# వర్కింగ్ జర్నలిస్ట్

సమాచార స్రవంతి


సంపుటి: 14

సంచిక: 10

అక్టోబరు 2025

వెల: రూ. 5/-




జర్నలిస్టులకు కార్మిక సంక్షేమ బోర్డులో చేర్చాలని కోరుతూ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు



సమాచార శాఖ డైరెక్టర్‌గా పదవీబాధ్యతలు స్వీకరించిన కె.ఎస్.విశ్వనాథన్



సమాచార శాఖ డైరెక్టర్‌గా నియమితులైన కె.ఎస్.విశ్వనాథన్‌ను సత్కరిస్తున్న విశాఖపట్నం ఫెడరేషన్ ప్రతినిధులు



కర్నూలులో జరిగిన ఫెడరేషన్ జిల్లా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు



విశాఖపట్నం జిల్లా గాజువాకలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన దీపావళి సంబరాల దృశ్యం



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్ల కోసం జరిగిన విశాఖపట్నం జిల్లా కార్యవర్గ సమావేశ దృశ్యం

# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

**సంపుటి: 14 అక్టోబరు 2025 సంచిక: 10**


## లోపలి పేజీల్లో...


| | |
|---|---|
| కార్మిక సంక్షేమ బోర్డులో జర్నలిస్టులు ......... | 5 |
| సమాచార శాఖ డైరెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ ............ | 6 |
| మహిళా జర్నలిస్టులకు నో ఎంట్రీ ............... | 8 |
| సాక్షి జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి ........................ | 9 |
| మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఇజ్రాయెల్ ............ | 10 |
| ఇద్దరు జర్నలిస్టులకు ఈయు మానవ హక్కుల అవార్డు .......................... | 11 |
| సాక్షి దినపత్రికపై మరో రెండు కేసులు ....................... | 12 |
| మయన్మార్ నకిలీ ఎన్నికలను తిరస్కరించాలి .................... | 14 |
| కవి గజ్జల మల్లారెడ్డికి నూరేళ్ళు ---------------- | 15 |
| పత్రికా సంపాదకుడిదా? యజమానిదా? పెత్తనం ఎవ్వరిది? ................. | 17 |
| ఈపిఎఫ్‌వో సేవల సరళీకరణ ....... | 20 |
| విశ్రాంత పాత్రికేయులకేదీ భరోసా? ...... | 22 |



**సంపాదకులు**

**ఎ.అమరయ్య**

**వర్కింగ్ ఎడిటర్స్**

**ఎన్.కొండయ్య** **ఎం.ఎ.రవూఫ్**

**సంపాదకవర్గం**

| | |
|---|---|
| జి.ఆంజనేయులు | ఎస్.వెంకట్రావు |
| వి.నవీన్‌రాజ్ | ఎమ్. శ్రీనివాస్ |
| బి.ఎన్.ప్రసాదరావు | వి.గోపి |
| వి.రామారావు | ఆర్.రామాంజనేయులు |
| బి. ఈశ్వరరావు | కె.వేణుగోపాలరావు |
| టి.మద్దులేటి | వి.భక్తవత్సలం |
| ఒ.శాంతి | ఎస్.మురళీశంకర్ |
| కె.ఎస్.శంకరరావు | జి. శీనుబాబు |
| డి.మధుసూదనరావు | |

**డిజైనర్:**

**PUBLISHED, PRINTED AND EDITED BY**
**G. Anjaneyulu on behalf of**
**Andhra Pradesh Working**
**Journalists Federation**
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi Sapphire, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-500 020, A.P.

**PRINTED AT**
**Prajashakthi,** M.B. Bhavan, Near RTC Cross Roads, Hyderabad-500 020.

**EDITOR**
**A.Amaraiah**
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9347921291
RNI No. APMUL/2009/37690


# సమాచార శాఖకు యువ సారధ్యం

సమాచార శాఖకు యువ ఐఏఎస్ అధికారి కె.ఎస్.విశ్వనాథన్‌ను అధిపతిగా ప్రభుత్వం నియమించింది. కొత్తగా ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి సమాచార శాఖతో ప్రయోగాలు చేస్తోంది. గతంతో సీనియర్ అధికారులను కమిషనర్లుగా నియమించేవారు. ఆ పద్ధతికి భిన్నంగా యువకులను డైరెక్టర్లుగా నియమిస్తున్నారు. ప్రభుత్వానికి జర్నలిస్టులకు మధ్య అనుసంధానం చేసే విభాగంగా ఈ శాఖ పనిచేస్తుంది. ఎప్పటికప్పుడు ప్రభుత్వ పనితీరుపై సానుకూలత వ్యక్తమయ్యేందుకు వీలైన ప్రచారం సాగించడంతో పాటు మీడియాను ఆ దిశగా కొనసాగించేందుకు తగిన రీతిలో చర్యలు తీసుకుంటారు. ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు సంబంధించి అధికార పక్షం పలు వాగ్దానాలు చేసింది. అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియను మరింత సరళతరం చేస్తామనడంతో పాటు జర్నలిస్టుల ఆరోగ్యబీమా, సమగ్రబీమా, ఇళ్లస్థలాల కేటాయింపు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం తదితర అంశాలపై వారు చేసిన హామీలను నిలబెట్టుకోవాల్సి ఉంది. అందుకు అనుగుణంగా డైరెక్టర్ పనితీరు ఉండాలి. వీటికి తోడుగా ప్రభుత్వం సోషల్ మీడియాకు సంబంధించి పరిశీలించేందుకు మంత్రులతో ఉపసంఘాన్ని నియమించింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఆంధ్రప్రదేశ్‌లో సోషల్ మీడియాపై దృష్టి సారించడాన్ని బట్టి మొత్తంగా సమాచార వ్యవస్థ రూపురేఖలను మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తున్నది. ఇప్పటికే ప్రతి మంత్రి వద్ద పిఆర్‌వోలు, సోషల్ మీడియా వ్యవస్థను చూసేందుకు ఇద్దరిని నియమించారు. దీనికి తోడుగా ప్రభుత్వ ప్రచారం తామనుకున్న పద్ధతిలో కొనసాగేందుకు వీలుగా డిజిటల్ మీడియా కార్పొరేషన్‌ను అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో నింపేశారు. సమాచార శాఖ డైరెక్టర్ ఈ సంస్థ పర్యవేక్షకునిగా ఉన్నారు. సోషల్ మీడియా ద్వారా సాగే ప్రభుత్వ ప్రచారం డిజిటల్ మీడియా కార్పొరేషన్ ద్వారా, మీడియాకు ప్రకటనలు ఇచ్చేందుకు, అవుట్‌డోర్ క్యాంపెయిన్ కోసం సమాచార శాఖను పరిమితం చేస్తున్న ప్రయత్నంగా ఇది కనిపిస్తున్నది. ఇప్పటికే సచివాలయంలో వార్తల కవరేజీకి ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మాత్రమే కనిపిస్తున్నారు. ప్రింట్ మీడియా జర్నలిస్టుల అనవాళ్ళు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. జర్నలిస్టులకు ఇచ్చిన హామీలకు సంబంధించి ఇళ్ళస్థలాల కేటాయింపుపై గత ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. వాటిపై ఈ ప్రభుత్వం నోరు మెదపడం లేదు. కొత్త అక్రిడిటేషన్ల ప్రక్రియ ఇంకా ఆరంభం కాలేదు. ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై నిర్దిష్ట వైఖరిని తీసుకుంటే వాటిని అమలుచేసేందుకు యువకుడు ఈ శాఖకు సారధిగా ఉండడం వల్ల ప్రభుత్వానికి ఆశించిన మేలు జరుగుతుంది.



## విజయవాడ పిఐబి డైరెక్టర్‌గా సురేష్ కుమార్

విజయవాడ పిఐబిలోని పత్రికా సమాచార కార్యాలయ డైరెక్టర్‌గా సురేష్ కుమార్, (ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్) బాధ్యతలు స్వీకరించారు.

ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియాకు డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్‌గా కూడా ఆయన అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు.

సురేష్ కుమార్ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలో బాధ్యతలు స్వీకరించడానికి ముందు ఐదేళ్ల పాటు రాష్ట్ర ప్రభుత్వంలో వివిధ హోదాలలో విధులు నిర్వర్తించారు.

గతంలో విజయవాడలోని దూరదర్శన్ న్యూస్ ప్రాంతీయ వార్తల విభాగ అధిపతిగా, హైదరాబాద్ డిఫెన్స్ ప్రజా సంబంధాల అధికారిగా, ఢిల్లీ ఇఎమ్ఎమ్సిలో సహాయ సంచాలకులుగా పనిచేశారు.

రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రచార కార్యకలాపాలు, డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్‌గా ప్రింట్ మీడియా సంస్థలకు సంబంధించిన వివిధ కార్యకలాపాలను తన కొత్త హోదాలో సమన్వయం చేస్తానని సురేష్ కుమార్ తెలియజేశారు.

## ఉపాధి హామీ పథకం అంబుడ్స్‌మన్‌గా వరదరాజులు



ఉపాధి హామీ పథకం అంబుడ్స్‌మన్‌గా సీనియర్ జర్నలిస్టు, ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు కడియాల వరదరాజులును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. చిత్తూరు జిల్లాలో ఫెడరేషన్ పునర్నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించిన వరదరాజులు ఉపాధి హామీ పథకంలో ఫిర్యాదుల పరిష్కారానికి అంబుడ్స్‌మన్‌గా వ్యవహరించనున్నారు. కడియాల వరదరాజులును అంబుడ్స్‌మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు అభినందనలు తెలియజేశారు. ఆయన నియామకం పట్ల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కె.జయరాజ్, చిత్తూరు జిల్లా అధ్యక్షకార్యదర్శులు బి.ప్రకాష్‌రెడ్డి, సలీంలు అభినందనలు తెలియజేశారు. ఫెడరేషన్ చిత్తూరు జిల్లా శాఖ వరదరాజులును అభినందన సభ ఏర్పాటు చేసింది.

# పలు చానళ్లపై ఎన్ బి డి ఎస్ ఏ చర్యలు

విద్వేష ప్రచారం చేస్తే చర్యలుంటాయని, మీడియా వ్యవహార సరళి సక్రమంగా ఉండాలని ఎన్‌బిడిఎస్ఎ చర్య రుజువు చేస్తోంది. మతవిద్వేషాన్ని చిమ్ముతున్న మీడియా సంస్థలు జీ న్యూస్, టైమ్స్ నౌ, నవభారత్ పై న్యూస్ బ్రాడ్ కాస్టింగ్ అండ్ డిజిటల్ స్టాండర్డ్ అథారిటీ చర్యలు తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. ఈ సంస్థలు ప్రసారం చేసిన కథనాలను స్పష్టమైన ఇస్లామో ఫోబియాగా విమర్శించింది. ఈ సంస్థలు బ్రాడ్ కాస్టింగ్ నియమావళిని స్పష్టంగా ఉల్లంఘించాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. విద్వేష కథనాలను తొలగించాలని ఆదేశించింది. దేశంలోనే ముస్లిం సమాజంపై ఈ సంస్థలు మతవిద్వేషాలను వ్యాప్తి చేస్తున్నాయని పరిశోధకులు, జర్నలిస్టు ఇంద్రజిత్ ఘోర్పడే గత ఏడాదిలో చేసిన ఫిర్యాదు ఆధారంగా ఎన్‌బిడిఎస్ఎ నిజానిజాల నిర్ధారణతో ఈ ఉత్తర్వులు జారీ చేసింది. జీ న్యూస్ వరస ప్రసారం చేసిన 'మెహందీ జిహాద్ పర్దే దానా-దాన్', 'లాఠీ సే లైస్ రహేంగే', 'జిహాదీయోం కో రోకేంగె' టైమ్స్ నౌ నవభారత్ ప్రసారం చేసిన 'లవ్ జిహాద్' వంటి కథనాలపై ఆయన ఫిర్యాదు చేశారు.

# కార్మిక సంక్షేమ బోర్డులో జర్నలిస్టులు

## ఫెడరేషన్ ప్రతిపాదనకు కార్మిక మంత్రి సుముఖత



వర్కింగ్ జర్నలిస్టులను కార్మిక సంక్షేమ బోర్డులో చేర్చేందుకు గల అవకాశాలను పరిశీలిస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ ఇచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతినిధి వర్గం ఆయనను కలిసి జర్నలిస్టులను కార్మిక సంక్షేమ బోర్డులో చేర్చాలని చేసిన విజ్ఞప్తిపై ఆయన సానుకూలంగా స్పందించారు.

కార్మిక శాఖ పరిధిలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం బీమా సదుపాయం కల్పించింది. దీనివల్ల కార్మికులు, వారి కుటుంబాలు లబ్ది పొందేందుకు వీలు కలుగుతుంది. ఈ పథకాన్ని రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు వర్తింపజేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ప్రభుత్వాన్ని కోరుతోంది. ఫెడరేషన్ వినతిని పరిశీలించిన నాటి కార్మిక శాఖ కమిషనర్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. రాష్ట్రం విడిపోవడంతో పాటు ఇతర కారణాల రీత్యా ఇప్పటివరకు ఈ అంశంపై ప్రభుత్వం దృష్టి సారించలేదు.

గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే విలేకరులు నిర్దిష్టమైన సదుపాయాలు, ఆదాయాలు లేని పరిస్థితులలో పనిచేస్తున్నారు. రాష్ట్రంలోని మొత్తం జర్నలిస్టుల స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని అసంఘటిత రంగ కార్మికులకు ఇస్తున్న బీమా సదుపాయం కల్పించి కార్మిక సంక్షేమ బోర్డులో భాగస్వాములను చేయాలని ఏపీ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ చేసిన ప్రతిపాదన పై మంత్రి ఈ హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో జర్నలిస్టుల వేతనాల అమలు తీరుకు సంబంధించి జస్టిస్ గురుభక్ష్ మతీజియా సిఫార్సుల అమలు జరుగుతున్న తీరుతన్నులను పర్యవేక్షించేందుకు వీలుగా త్రైపాక్షిక కమిటీ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

కార్మిక శాఖ మంత్రిని కలిసిన ప్రతినిధి వర్గంలో ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు, నాయకులు ఖాన్ తదితరులున్నారు.

## గృహ నిర్మాణ శాఖలో మీడియాపై ఆంక్షలు!

ఆంధ్ర ప్రదేశ్ గృహనిర్మాణ శాఖలో మీడియాపై ఆంక్షలు విధించారు. గృహ నిర్మాణ శాఖ కార్యాలయ అధికారులతో పాటు సిబ్బంది ఎవరూ మీడియాతో మాట్లాడవద్దంటూ ఉన్నతాధికారి హుకుం జారీ చేశారు. హౌసింగ్ అక్రమాలపై ఇటీవల కొన్ని పత్రికలలో ప్రచురితమైన కథనంపై ఈ ఉన్నతాధికారి ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. గృహ నిర్మాణ శాఖలో అంతర్గత విషయాలు బయటకు ఎలా వెళ్తున్నాయంటూ ఆయన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ శాఖలోని పలు విభాగాల అధిపతులతో సమావేశమై మీడియా ప్రతినిధులతో ఎవరూ మాట్లాడవద్దని ఏమైనా సమాచారం కావాలంటే తన వద్దకే పంపాలంటూ హుకుం జారీ చేశారు.

# రాష్ట్ర సమాచారశాఖ డైరెక్టర్ కె ఎస్ విశ్వనాథన్




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాచారశాఖ డైరెక్టర్‌గా యువ ఐఎఎస్ అధికారి కేఎస్ విశ్వనాథన్‌ను నియమించింది. ఇప్పటివరకు ఈ పదవిలో హిమాన్షు శుక్లా ఉన్నారు. ఆయన నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆ స్థానంలో తాత్కాలికంగా ప్రఖర్ జైన్ అనే అధికారికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. విశాఖపట్నం పట్టణాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కె.ఎస్.విశ్వనాథన్‌ను డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవి ఎవరిని వరిస్తుందో అనే కొద్దికాలంగా సస్పెన్స్ కొనసాగింది. కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార శాఖకు చెందిన ఐఐఎస్ అధికారిని తీసుకువస్తారనే ప్రచారం జోరుగా సాగినప్పటికీ యువ ఐఎఎస్ అధికారిని ప్రభుత్వం నియమించింది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సమాచార శాఖపై దృష్టి సారించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం జరుగుతుందని ఆశించినప్పటికీ యేడాదిన్నర కావస్తున్నప్పటికీ జర్నలిస్టులకు రొటీన్‌గా ఇచ్చే అక్రిడిటేషన్లు కూడా ఇవ్వని పరిస్థితి నెలకొంది. గత యేడాది నవంబరులో సచివాలయంలో సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి యూనియన్లు, సీనియర్ జర్నలిస్టులతో కూడిన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం మిత్రవైఖరితో వ్యవహరిస్తుందని హామీ ఇచ్చారు. చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టు సమస్యలపై దృష్టి సారించి ఇంటిస్థలాల సమస్య, పెన్షన్ తదితర అంశాలను వీలయినంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దానికితోడు అక్రిడిటేషన్ జీవో కోసం ముగ్గురు మంత్రులతో కమిటీ వేసి నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు సోషల్ మీడియాను పర్యవేక్షించేందుకు వీలుగా నియమ నిబంధనలు రూపొందించేందుకు ఐదుగురు మంత్రులతో ఉపసంఘాన్ని నియమించారు. ఈ నేపథ్యంలో యువ అధికారులపై బాధ్యత పెడితే ఈ అన్ని సమస్యలకు సరైన పరిష్కారం దొరుకుతుందనే ఆలోచనతోనే ప్రభుత్వం యువ ఐఎఎస్ అధికారిని సమాచార శాఖకు తీసుకువచ్చిందనే ప్రచారం సర్వత్రా వినిపిస్తోంది. కొత్త డైరెక్టర్ యువకుడు కనుక జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతో పాటుగా సోషల్ మీడియా నియమ నిబంధనల రూపకల్పన, ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించిన ప్రచార కార్యక్రమాలపై మరింత చొరవ చూపిస్తాడని జర్నలిస్టులు ఆశిస్తున్నారు.

## సంచాలకులుగా బాధ్యతల స్వీకారం

ఆంధ్ర ప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా కె.ఎస్. విశ్వనాథన్ అక్టోబరు13న ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌లో సమాచార పౌర సంబంధాల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సమాచార శాఖ సంచాలకులుగా ఉన్న హిమాన్షు శుక్లా శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా నెల్లూరు కలెక్టర్ గా ప్రభుత్వం బదిలీ చేసిన అనంతరం ప్రఖర్ జైన్‌కు సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్‌గా ఉన్న కె.ఎస్. విశ్వనాథన్‌ను సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఆయన అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్‌గా, నరసాపురం సబ్ కలెక్టర్‌గా, ప్రకాశం, విశాఖపట్టణం జిల్లాల జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్‌కు సమాచార శాఖ ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాఖ కార్యకలాపాలు, నిర్వర్తిస్తున్న విధులపై అధికారులతో నూతన సంచాలకులు సమీక్షించారు.

# హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ కొత్త కమిటీ ఎన్నిక





హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌కు కొత్త కమిటి ఎన్నిక అక్టోబరు 26న జరిగింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ ఎన్నికలు జరుగుతాయి. ఈ ఎన్నికలో ఎస్. విజయకుమార్‌రెడ్డి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎ.రాజేష్, అత్తలూరి అరుణ, ప్రధానకార్యదర్శిగా వరికుప్పల రమేష్, సంయుక్త కార్యదర్శులుగా సి.హరిప్రసాద్, వి.బాపురావు, కోశాధికారిగా వైట్ల రమేష్‌లు ఎన్నికయ్యారు. మహిళా కార్యవర్గ సభ్యులుగా ఎన్.ఉమాదేవి, కళ్యాణం రాజేశ్వరి, కార్యవర్గ సభ్యులుగా మర్యాద రమాదేవి, శంకర్ శిగ, కస్తూరి శ్రీనివాస్, నాగరాజు వనం, ఎన్.శ్రీనివాసరెడ్డి, రచన ముడుంబై, అశోక్ దయ్యాల ఎన్నికయ్యారు. ఎం.వి.వి.సత్యనారాయణ, అమిత్‌భట్టులకు సమానంగా ఓట్లు లభించాయి. వారిద్దరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సత్యనారాయణ కార్యవర్గ సభ్యునిగా అమిత్‌భట్టు ఓటింగ్ హక్కు లేకుండా ఎక్స్‌అఫిషియో సభ్యునిగా కొనసాగుతారని రిటర్నింగ్ అధికారి డి.శ్రీనివాసరెడ్డి ఎన్నికల ఫలితాలను ప్రకటించారు. ప్రతిసారీ సాగినట్టుగానే ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు పెద్దఎత్తున ప్రచారం అర్భాటంగా సాగించారు.

# విశాఖ ఫెడరేషన్ సత్కారం

రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర ఐ అండ్ పి ఆర్ నూతన డైరెక్టర్‌గా నియమితులైన కె .విశ్వనాథన్‌ను ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా కార్యవర్గం కోరింది.. స్థానిక వి ఎం ఆర్ డి ఏ కార్యాలయంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ, కార్యదర్శి జి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు బి శివప్రసాద్‌లు నూతన డైరెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని సత్కరించారు.. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు అంశాలను డైరెక్టర్ దృష్టికి ఫెడరేషన్ నేతలు తీసుకువెళ్లారు.. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర పూర్తికావస్తున్న నేటికీ జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్లు మంజూరు కాలేదన్నారు.. అలాగే చిన్న . మధ్యతరహా పత్రికలకు సంబంధించి తాజా జీవో ప్రకారం కొద్దిగా మార్పులు చేయాల్సి ఉందన్నారు..అలాగే సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య, ఇతర రాష్ట్రాల మాదిరిగా పెన్షన్ సదుపాయం కల్పించాలని కోరారు. ఇందుకు నూతన డైరెక్టర్ సానుకూలంగా స్పందించారు. తన పరిధి మేరకు జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.

# సీనియర్ జర్నలిస్టు సీఆర్ నాయుడు మృతి



సీనియర్ జర్నలిస్టు సీ ఆర్ నాయుడు (82) అక్టోబరు 29న హైదరాబాద్ లో మృతి చెందారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. పత్రికా రంగంలో ఐదు దశాబ్దాల పాటు పనిచేసిన ఆయన అందరికీ సిఆర్ నాయుడుగా సుపరిచితులు. ఆయన తిరుపతి కేంద్రంగా వివిధ ప్రధాన దినపత్రికల్లో పనిచేశారు. హైదరాబాద్, మద్రాసులో కొంతకాలం పనిచేశారు. యూఎన్ ఐ, ఈనాడు,ఉదయం, వార్త తదితర ప్రధాన తెలుగు పత్రికల్లో పని చేశారు. ఆ తర్వాత అనేక చిన్న, మధ్య తరహా పత్రికల్లో కూడా పని చేశారు. కొంతకాలంగా ఆయన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొద్దిరోజులు ఆసుపత్రిలో చికిత్స పొందారు. సిఆర్ నాయుడు మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

### అఫ్గాన్ మంత్రి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో

# మహిళా జర్నలిస్టులకు నో ఎంట్రీ

భారత పర్యటనకు వచ్చిన ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకీ ఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి మహిళా జర్నలిస్టులను ఆహ్వానించక పోవడంపై జర్నలిస్టు సంఘాలతో సహా ప్రతిపక్ష పార్టీలు భగ్గుమన్నాయి. జర్నలిస్టుల జాతీయ సంఘాలతో పాటు ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా ఈ సంఘటనను తీవ్రంగా ఖండించింది. విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్‌తో చర్చలు జరిపిన అనంతరం ముత్తాకీ ఢిల్లీలోని ఆఫ్ఘనిస్తాన్ రాయబార కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. కేవలం పురుష జర్నలిస్టులను ఈ సమావేశానికి ఆహ్వానించారు. దీంతో మహిళలను అవమానించారంటూ ఈ ఘటనపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఇది ఆమోదయోగ్యం కాదన్నాయి. ఇలాంటి వివక్షపై ప్రధాని మోడీ మౌనం వహించడం ద్వారా నారీ శక్తిని ఒట్టి నినాదంగా మార్చేశారని విమర్శించాయి. మన భూభాగంపై మహిళలను ఎవరైనా ఎలా అవమానిస్తారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిలదీసింది ఇది తీవ్రమైన వివక్ష అని ది ఇండియన్ విమెన్స్ ప్రెస్కార్ప్స్ అభివర్ణించింది. భవిష్యత్తులో ఇది పునరావృతం కాకుండా ఆఫ్ఘనిస్తాన్ రాయబార కార్యాలయం అధికారులతో ప్రభుత్వం మాట్లాడాలని కోరింది. 'మిస్టర్ మోడీ ఒక బహిరంగ కార్యక్రమానికి మహిళా జర్నలిస్టులను మినహాయించడానికి మీరు అనుమతించారు. తద్వారా వారి హక్కుల కోసం నిలబడలేని బలహీనుడినని దేశంలోని ప్రతి మహిళకు స్పష్టం చేశారు. ఇలాంటి వివక్షపై మీ మౌనం నారీ శక్తి ఒట్టి నినాదమేనని తెలియజేస్తోంది.' అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 'ఎక్స్' లో విమర్శించారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరిని ప్రధాని మోడీ స్పష్టం చేయాలని లోక్‌సభ సభ్యురాలు ప్రియాంక గాంధీ వాద్రా డిమాండ్ చేశారు. మన దేశానికి మహిళ వెన్నుముక, వారే దేశానికి గర్వకారణం. మహిళా హక్కులను మీరు గుర్తించడం ఎన్నికల్లో ప్రచారం వరకే పరిమితమా అని ప్రియాంక నిలదీశారు. ఈ ఘటనపై మాజీ హోంమంత్రి పి చిదంబరం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మహిళా జర్నలిస్టులను ఆహ్వానించలేదని తెలిసినప్పుడు పురుష జర్నలిస్టులు ఆ సమావేశం నుంచి వాకవుట్ చేయాల్సింది అని చిదంబరం వ్యాఖ్యానించారు.

అంతర్జాతీయ బాలికల దినోత్సవం రోజే మోడీ ప్రభుత్వం ఇలాంటి ఘటనను అనుమతించిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జయరాం రమేష్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ ఘటనను అనుమతించడం ద్వారా మోడీ ప్రభుత్వం దేశంలోని ప్రతి మహిళను అవమానించిందని టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా మండిపడ్డారు. మోడీ నేతృత్వంలోని బలహీన విఫల ప్రభుత్వం తాలిబన్లకు లొంగిపోయిందని టీఎంసీ మరో ఎంపీ సాగరిక ఘోష్ విమర్శించారు. ఈ వివాదం పై విదేశాంగ శాఖ స్పందించింది. ఢిల్లీలో ఆఫ్ఘాన్ విదేశాంగ మంత్రి నిర్వహించిన విలేకరుల సమావేశంలో భారత విదేశాంగ శాఖ పాత్ర ఏమీ లేదు అని ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ఘటనను ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా తీవ్రంగా ఖండించింది.

**వెనక్కు తగ్గిన ఆఫ్ఘాన్ మంత్రి**

ఢిల్లీలో ఆఫ్ఘాన్ మంత్రి అమీర్‌ఖాన్ ముత్తాఖీ రెండో రోజు నిర్వహించిన విలేకరుల సమావేశానికి మహిళా జర్నలిస్టులను ఆహ్వానించారు. అంతకు ముందు రోజు జరిగిన విలేకరుల సమావేశానికి మహిళలను ఆహ్వానించకపోవడంలో ఎటువంటి దురుద్దేశం లేదని తక్కువ సమయంలో సమావేశం ఏర్పాటుచేయడం వల్ల ఏర్పడిన సాంకేతిక సమస్య తప్ప మరేమీ కాదని, అన్యధా భావించవద్దని వివరణ ఇచ్చారు.

మహిళా జర్నలిస్టులను ఆఫ్ఘాన్ మంత్రి విలేకరుల సమావేశానికి ఆహ్వానించకుండా కేవలం పురుష జర్నలిస్టులను పిలవడంతో కేంద్ర ప్రభుత్వం తాలిబన్లకు తలవొగ్గిందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమైంది. దీనిపై కేంద్ర సమాచార శాఖ ఇచ్చిన వివరణ అంతగా సంతృప్తి కలిగించలేదు. జర్నలిస్టు సంఘాలతో పాటు రాజకీయ పార్టీలు కూడా ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాయి. రెండో రోజు జరిగిన అఫ్ఘాన్ మంత్రి విలేకరుల సమావేశానికి మహిళా జర్నలిస్టులను పిలవడంతో వివాదం సద్దు మణిగింది. ఏది ఏమైనప్పటికీ మహిళా జర్నలిస్టుల పట్ల వివక్ష వ్యవహారం చర్చకు వచ్చింది.




# సాక్షి జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

సాక్షి దినపత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టులపై అక్రమంగా కేసులు బనాయించడాన్ని జర్నలిస్టు సంఘాలు, ప్రజా సంఘాలు ఖండించాయి. సాక్షి ఎడిటర్ ఆర్.ధనుంజయరెడ్డి, వివిధ జిల్లాల రిపోర్టర్లపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సాక్షిపై ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, పత్రిక స్వేచ్ఛను హరించి ప్రజాస్వామ్యాన్ని చేస్తోందని దుయ్యబట్టారు. సాక్షి ఎడితర్, రిపోర్టర్లపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ అక్టోబరు 17న కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఎదుట సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్టు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరంట్లప్ప, కె.బి. శ్రీనివాసులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి శ్రీనివాస గౌడ్, రాయలసీమ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.శ్రీనివాసులు మాట్లాడుతూ మీడియాను భయభ్రాంతం చేయడమే కార్యక్రమంగా పోలీసులు పెట్టుకున్నారని, మీడియా నోరు నొక్కేందుకు ఎంచుకున్న మార్గమిదని వ్యాఖ్యానించారు. నెల్లూరు జిల్లా పోలీసులు సాక్షి ఎడిటర్ ఆర్.ధనుంజయరెడ్డిపై అమానుషంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నోటీసులు ఇచ్చే పేరుతో రెండు రోజులుగా హైదరాబాద్‌లోని సాక్షి కార్యాలయంలో తిష్టవేసి సోదాలు చేయడం దారుణమన్నారు. ఇది పత్రిక స్వేచ్ఛకు విఘాతమన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాల్జేయడమే నన్నారు. పత్రికల్లో ఏదైనా వార్త వస్తే తప్పుడు సమాచారం అనుకుంటే ఖండించాలని, వివరణ కోరాలని, అప్పుడు సంబంధిత వార్త సంస్థ స్పందించకపోతే న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చున్నారు.

పోలీసులే నేరుగా చట్టాన్ని చేతిలోకి తీసుకోవడం పత్రిక స్వేచ్ఛను హరించడమే అవుతుందన్నారు. మరోవైపు ఏదైనా వార్తకు సంబంధించి ఎవరు చెబితే వార్త రాశారో చెప్పాలని పోలీసులు కోరడం దారుణమన్నారు. అది పత్రికా ధర్మం అని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం భావప్రకటనాస్వేచ్ఛ ఉన్నదన్నారు. పోలీసులు ప్రాథమిక సమాచారం ఇచ్చిన వ్యక్తి పేరు చెప్పాలని హింసించడం అన్యాయమన్నారు. ఇది పోలీసుల నియంతృత్వానికి పరాకాష్ట అని విమర్శించారు. తక్షణమే సాక్షి ఎడిటర్, రిపోర్టర్లపై పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు. లేదంటే తీవ్ర పరిణామాలు తప్పవని, పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌కు వినతిపత్రం సమర్పించారు. అంతకుముందు కలెక్టరేట్ ఎదుట ఉన్న గాంధీ విగ్రహానికి కూడా వినతి. పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో సాక్షి బ్యూరో, ఎడిషన్ ఇన్‌చార్జ్‌లు ఎం.రవికుమార్, శ్రీనివాసులు నాయుడు, సీనియర్ ఫొటో గ్రాఫర్ డి. హుస్సేన్, ఏపీయూడబ్ల్యూజే నాయకులు అవినాష్ శెట్టి, ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎం.శివశంకర్. ఎర్రమల, సీనియర్ నాయకులు సునీల్‌కుమార్, మణిబాబు, సీనియర్ జర్నస్థులు రవిప్రకాష్, చంద్రమోహన్, శ్రీనాథ్ రెడ్డి, పుల్లంరాజు, హరి తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోనే కాక జిల్లాలోని కొన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కూడా సాక్షి విలేకరులపై కేసులను నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలు జరిగాయి.




# మానవహక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్న ఇజ్రాయెల్

రెండు సంవత్సరాల యుద్ధంలో, జర్నలిజం చరిత్రలో అత్యంత దారుణమైన కాలంలో గాజాలో 223 మందికి పైగా పాలస్తీనియన్ జర్నలిస్టులు, మీడియా ఉద్యోగులు హతమయ్యారు. ఇజ్రాయెల్ ప్రభుత్వం జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకొని ఈ హత్యాకాండను కొనసాగిస్తోంది, అంతర్జాతీయ సమాజం ఇజ్రాయిల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో విఫలం కావడమే దీనికి ప్రధాన కారణం.

జర్నలిస్టులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుని చంపడం సహా గాజాలో ఇజ్రాయెల్ మానవ హక్కుల ఉల్లంఘనలను ఆపడానికి తక్షణ, నిర్దిష్ట చర్య తీసుకోవాలని అంతర్జాతీయ జర్నలిస్ట్ సమాఖ్య (ఐఎఫ్జె) ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వాలకు, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి, అంతర్జాతీయ సమాజానికి అత్యవసరంగా పిలుపునిచ్చింది. ఇజ్రాయెల్ ప్రభుత్వం తన మీడియా నిషేధాన్ని ఎత్తివేసి, విదేశీ జర్నలిస్టులపై గాజాకు స్వతంత్ర ప్రవేశం కల్పించాలని ఐఎఫ్జె డిమాండ్ చేస్తోంది.

# ప్రెస్‌క్లబ్‌పై పోలీసుల దాడి



ఇస్లామాబాద్ పోలీసులు నేషనల్ ప్రెస్ క్లబ్ వెలుపల జమ్మూ, కాశ్మీర్ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ నిర్వహించిన ప్రదర్శనను చెదరగొట్టిన తర్వాత ఈ దాడులు జరిగాయి. పోలీసులు నిరసనకారులను చుట్టుముట్టి, లాఠీలతో కార్యక్రమాన్ని కవర్ చేస్తున్న ప్రదర్శనకారులను, జర్నలిస్టులను కొట్టారని ఆరోపణలు ఉన్నాయి. నిరసనకారులు ప్రెస్ క్లబ్ లోపల ఆశ్రయం పొందుతుండగా, పోలీసులు ప్రాంగణంలోకి చొరబడి తలుపులు పగలగొట్టి ఆస్తులను ధ్వంసం చేసినట్లు సమాచారం.

# ఇద్దరు జర్నలిస్టులకు ఈయు మానవ హక్కుల అవార్డు



ఇద్దరు జర్నలిస్టులకు యూరోపియన్ యూనియన్ ఉన్నత మానవ హక్కుల అవార్డు లభించింది. యూరోపియన్ పార్లమెంటు అధ్యక్షురాలు రాబర్టా మెట్సోలా ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ ఇద్దరిలో ఒకరు బెలారస్‌లో, మరొకరు జార్జియాలో జైలు శిక్షను అనుభవిస్తున్నారు. వీరిలో ఒకరు పోలిష్ వార్తాపత్రిక గెజిటా వైబొర్కాజాకు విలేకరిగా పనిచేస్తున్న ఆండ్రెస్ పాకోస్‌బెట్, మరొకరు జార్జియాలో స్వతంత్ర మీడియా సంస్థలు రెండింటిని స్థాపించిన ప్రముఖ జర్నలిస్టు ఎంజియా అమగ్లోబెలి. ఆండ్రెస్‌ను బెలారస్ జాతీయ భద్రతకు ముప్పు కలిగిస్తున్నారన్న కారణంతో అరెస్ట్ చేశారు. ఎనిమిదేళ్లు జైలు శిక్ష విధించారు. ఎంజియా ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలో పాల్గొన్నప్పుడు పోలీసు అధికారిపై చేయి చేసుకున్నారనే కారణంతో ఆమెకు రెండేళ్లు జైలు శిక్ష విధించారు. అన్యాయానికి వ్యతిరేకంగా గళమెత్తినందుకు తమ పని తాము చేసుకున్నందుకే ఇద్దరు జర్నలిస్టులను శిక్షించారని ఈ యు అధ్యక్షురాలు పార్లమెంటుకు తెలిపారు.



# పెంటగన్ వార్తల సేకరణపై ఆంక్షలు

టివిఎన్‌జడ్ జర్నలిస్టు లోగన్ చర్చ్‌ను పెంటగన్‌లో వార్తల కవరేజ్‌కు అనుమతి నిరాకరించడమే కాక అతని అక్రిడిటేషన్‌ను ఉపసంహరించారు. వార్తా సంస్థలపై తాజా ఆంక్షలు అమల్లోకి వచ్చిన కొద్ది రోజులకే ఈ సంఘటన చివరి నిముషంలో చోటుచేసుకుంది. పెంటగన్‌లో జరిగే సమావేశాన్ని కవర్ చేయడానికి అనుమతి నిరాకరించారు. యునైటెడ్ స్టేట్స్‌లో జర్నలిస్టులకు పెరుగుతున్న ఉక్కిరిబిక్కిరి చేసే వాతావరణం పత్రికా స్వేచ్ఛను తీవ్రంగా దెబ్బతీసే కొత్త పెంటగాన్ విధానం గురించి ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌జె) ఆందోళన చెందుతోంది.

# రేడియో బ్రాడ్‌కాస్టర్ హత్య




ఫిలిప్పీన్స్ రేడియో ప్రసారకర్త నోయెల్ బెల్లెన్ సమర్ అక్టోబర్ 20న ఉత్తర దీవి లుజోన్‌లో అక్టోబరు 21కి ఒక రోజు ముందు జరిగిన కాల్పుల దాడిలో తుపాకీ గాయాలతో మరణించారు. ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌జె), నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఫిలిప్పీన్స్ సమర్ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ దాడికి దారితీసిన పరిస్థితులపై వెంటనే దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

# సాక్షి దినపత్రికపై మరో రెండు కేసులు

రాష్ట్రంలో మీడియా సంస్థలపై రాజకీయాల ప్రభావం ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. యాజమాన్యాల వైఖరి వల్ల ప్రధాన మీడియా రెండుగా చీలిపోయింది. తదనుగుణంగా అధికార, ప్రతిపక్ష పార్టీల వ్యవహార సరళి ఉంది. ఆ ప్రభావం జర్నలిస్టులపై తీవ్రంగా ఉంది. కేసులతో పాటు అనేక కష్టాలను, ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

రాష్ట్రంలో ఇప్పటికే సాక్షి దినపత్రికపై ఐదు కేసులు బనాయించారు. ఇప్పుడు కొత్తగా నెల్లూరు జిల్లాలో మరో రెండు కేసులు నమోదయ్యాయి. సాక్షి యాజమాన్యంతో పాటు ఎడిటర్ ఆర్ ధనుంజయ రెడ్డి, బ్యూరో రిపోర్టర్లు, స్థానిక రిపోర్టర్లపై అనేక కేసులు బనాయించారు. కేసుల విచారణ పేరుతో పోలీస్ స్టేషన్లకు పిలిచి వేధిస్తున్నారని సాక్షి జర్నలిస్టులు ఆరోపిస్తున్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఎక్సైజ్ అధికారుల ఫిర్యాదు మేరకు సాక్షి యాజమాన్యంతో పాటు ఎడిటర్ ఆర్ ధనంజయ రెడ్డి, నెల్లూరు రిపోర్టర్లపై నెల్లూరు రూరల్, కలికిరి పోలీస్ స్టేషన్లలో రెండు కేసులు నమోదు చేశారు. నకిలీ మద్యం పై సాక్షి రాసిన కథనాలు తమ శాఖ పరువుకు భంగం కలిగించేలా ఉన్నాయని కలికిరి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ షేక్ అబ్దుల్ జలీల్, నెల్లూరు వన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పి రమేష్ బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీస్ అధికారులు సాక్షి పత్రిక యాజమాన్యంతో పాటు సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి, జిల్లా బ్యూరో ఇన్‌చార్జ్ రిపోర్టర్ల పై 353(2), 356(3), రెడ్ విత్ 3(5) బి ఎన్ ఎస్ కింద కేసులు నమోదు చేశారు.

**రిపోర్టర్ ఇంట్లో ఎక్సైజ్ సోదాలు**

అంతేకాకుండా కలికిరి సాక్షి దినపత్రిక విలేకరి ఆర్ రాజగోపాల్ రెడ్డి ఇంటిపై ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి సోదాలు నిర్వహించారు. అక్రమ మద్యం అమ్ముతున్నావని ఆరోపణలున్నాయని ప్రస్తావించారు. ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి విలేకరి ఇంటికి వెళ్లారు. 'రాజా అంటే నువ్వేనా అనధికారికంగా మద్యం విక్రయిస్తున్నావని నీపై ఫిర్యాదులు అందాయి మీ ఇంట్లో తనిఖీలు చేయాలి' అని చెప్పి ఇంట్లోకి ప్రవేశించి ఇల్లంతా సోదాలు చేశారు. ఎక్కడ మద్యం దొరకపోవడంతో వెనుతిరిగారు. ఎక్సైజ్ సిబ్బంది వ్యవహార సరళితో రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు తీవ్రభయాందోళనలకు గురయ్యారు. ఈ కేసులకు సంబంధించి విచారణకు హాజరుకావాలని నెల్లూరు సాక్షి బ్యూరో ఇన్‌చార్జికి నెల్లూరు రూరల్ పోలీసులు బి.ఎన్.ఎస్ 179(1) నోటీసు అందజేశారు. ఇదే కేసులో సాక్షి ఎడిటర్ ఆర్ ధనుంజయ రెడ్డి కూడా హైదరాబాదుకు వెళ్లి నోటీసులు అందజేశారని తెలిసింది.

**సాక్షి సిబ్బంది ఆందోళన**

సాక్షి దినపత్రికపై కేసులు బనాయించడం అక్రమమని, వెంటనే అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని కోరుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో సాక్షి దినపత్రికకు చెందిన జర్నలిస్టులు, ఇతర సిబ్బంది ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. కొన్ని జిల్లాల్లో జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు జరిగినప్పటికీ ఎక్కువ చోట్ల ప్రత్యేకించి ప్రచురణ కేంద్రాలున్న చోట సాక్షి సిబ్బంది స్వతంత్రంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా అధికారులకు, పోలీసు అధికారులకు, కొన్నిచోట్ల పోలీస్‌స్టేషన్ల ఎస్ఐలకు వినతిపత్రాలను అందజేశారు.








TAHSILDAR OFFICE









# మయన్మార్ 'నకిలీ' ఎన్నికలను తిరస్కరించాలి!

మయన్మార్‌లో జరిగే ఎన్నికలను తిరస్కరించాలని ఆసియాన్ దేశాలకు అంతర్జాతీయ జర్నలిస్టుల సమాఖ్య విజ్ఞప్తి చేసింది. ఆగ్నేయాసియాతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 300 కంటే ఎక్కువ ప్రపంచ యూనియన్ సమాఖ్యలు, ట్రేడ్ యూనియన్లు, పౌర సమాజం, మానవ హక్కుల సంస్థలు మిలిటరీ జుంటా తమకు అనుకూలమైన పద్ధతుల్లో నిర్వహించ తలపెట్టిన 'నకిలీ' ఎన్నికలను ఆసియాన్ దేశాల సమావేశం తిరస్కరించాలని కోరాయి. అక్టోబర్ 25న మలేషియాలోని కౌలాలంపూర్‌లో ప్రారంభమైన 47వ ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి ముందు ఈ ఉమ్మడి ప్రకటన చేశాయి.

డిసెంబర్ 2025లో జరగనున్న మయన్మార్ సైనిక దళాల 'ఎన్నికలు' చట్టబద్ధతను భ్రమింపజేయడానికి సంకల్పించిన చట్టవిరుద్ధమైన, మోసపూరిత ప్రయత్నం అని ఈ ఉమ్మడి ప్రకటన పేర్కొంది. మయన్మార్ సైనిక దళాలు 1990లో జరిగిన ప్రజల నిర్ణయాత్మక ఓటును విస్మరించి, 2010లో మళ్లీ చట్టవిరుద్ధమైన ఎన్నికలను ఎలా నిర్వహించాయో గుర్తుచేసుకోవాలని శిఖరాగ్ర సమావేశానికి హాజరైన ఆగ్నేయాసియా ప్రభుత్వాలను కోరాయి.

"సామూహిక హత్యలు, అణచివేతల మధ్య నిజమైన ఎన్నికలు జరగవు" అని . "ఇది తుపాకీ గొట్టంతో చేపట్టే ఒక మోసపూరిత చర్య" అని ఆ ఉమ్మడి ప్రకటన పేర్కొంది.

ఫిబ్రవరి 2021 సైనిక తిరుగుబాటు జరిగినప్పటి నుండి, మయన్మార్ సైనిక జుంటా 7,000 మందికి పైగా పౌరులను చంపింది. 22,000 మందికి పైగా ప్రజలు ఏకపక్షంగా నిర్బంధంలో ఉన్నారు. 3.5 మిలియన్లకు పైగా నిరాశ్రయులయ్యారు. ఐ.ఎఫ్.జె. అనుబంధ సంస్థ, మయన్మార్ జర్నలిస్ట్ నెట్‌వర్క్ (ఎం.జె.ఎన్) సమాచారం ప్రకారం, తిరుగుబాటు నాటి నుండి 27 మందికి పైగా జర్నలిస్టులు జైలులోనే ఉన్నారు. ఏడుగురు చంపబడ్డారు. జుంటా రాజకీయ పార్టీలను నిషేధించింది, ప్రజాస్వామ్య నాయకులను జైలులో పెట్టింది. హింసించింది, అసమ్మతికి మరణశిక్ష విధించే క్రూరమైన చట్టాలను విధించింది.

ఆసియాన్ సభ్య దేశాలు ఈ సంక్షోభంపై "చర్యలు తీసుకోవడానికి లోతైన నైతిక, అంతర్జాతీయ బాధ్యత" గురించి గుర్తు చేసుకోవాలని సంతకాలు చేసిన సంస్థలు సూచించాయి. మయన్మార్‌తో అక్కడి సైనిక పాలకులతో సంబంధాలు సమీక్షించుకోవాలనుకునే ప్రభుత్వాలన్నీ దాని తీవ్ర ఉల్లంఘనలను "సహాయపరచకుండా, సులభతరం చేయకుండా లేదా పొడిగించకుండా'' చూసుకోవాలని అంతర్జాతీయ కార్మిక సంస్థ జూన్ 2025న ఆర్టికల్ 33 కింద ఆమోదించిన చారిత్రాత్మక తీర్మానంలో స్పష్టంగా పిలుపునిచ్చింది. హింసకు తక్షణం ముగింపు పలకాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి చేసిన 2669 తీర్మానం, ఆసియాన్ దేశాలు ఏకాభిప్రాయంతో రూపొందించిన ఐదు అంశాలు కూడా ఇదే అంశాన్ని స్పష్టం చేశాయి.

"ఈ ఎన్నికలను తిరస్కరించడంలో విఫలమైతే మానవాళికి వ్యతిరేకంగా చేసిన నేరాలలో ఆసియాన్ భాగస్వామిగా మారుతుంది" అని ప్రకటించింది. ప్రస్తుత ఆసియాన్ చైర్మన్, మలేషియా ప్రధాన మంత్రి అన్వర్ ఇబ్రహీం నైతిక బాధ్యత వహించి తగురీతిలో రాజకీయ మార్గదర్శనం చేయాలని కోరాయి.

"పాలన-ప్రాయోజిత'' కార్యక్రమంగా నిర్వహించే ఎన్నికలకు తమ పరిశీలకులను పంపడానికి యూరోపియన్ యూనియన్ (ఈ.యు) నిరాకరిస్తోంది. బ్యాంకాక్‌లో ఐర్లాండ్, యునైటెడ్ స్టేట్స్, నార్వే, యునైటెడ్ కింగ్‌డమ్, స్విట్జర్లాండ్, న్యూజిలాండ్ పార్లమెంటు సభ్యులు జుంటా ఎన్నికలను ఏకగ్రీవంగా తిరస్కరించారని, మయన్మార్ ప్రజాస్వామ్య ఉద్యమానికి ప్రపంచవ్యాప్తంగా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రతిష్ఠాత్మకమైన అంతర్జాతీయ ఎన్నికల పర్యవేక్షణ సంస్థలు ఐఈడిఎ, ఎఎన్ఎఫ్ఆర్ఎల్ కూడా ఈ ఎన్నికలను తిరస్కరించాలని కోరాయి.

జుంటాతో అనుసంధానించిన మానవ హక్కుల కమిషన్‌ను తొలగించాలని ఐఎఫ్‌జె ఏడు ప్రపంచ యూనియన్ సమాఖ్యలతో కలిసి పిలుపిచ్చింది. అణచివేత సైనిక జుంటా చేసిన దురాగతాలను బహిర్గతం చేయాలని ప్రభుత్వాలు, అంతర్జాతీయ సమాజాన్ని ఐఎఫ్‌జె కోరుతూనే ఉంది.

"తన సొంత ప్రజలను నిరంతరం చంపి, జైలులో పెట్టి, హింసించి, అణచివేసిన సైనిక జుంటా నిర్వహించే ఈ నకిలీ ఎన్నికలను తిరస్కరించడంలో ఆసియాన్ సభ్యదేశాలు అంతర్జాతీయ సమాజంతో చేరాలి. ఈ దారుణమైన పాలనకు మరింత విశ్వసనీయత కొనసాగడాన్ని నిరాకరించాలి. భయంకరమైన సంఘర్షణ మధ్య తీవ్రమైన నిర్బంధాలను అనుభవిస్తున్న మయన్మార్ ప్రజలతో దృఢంగా నిలబడాలి." అని ఐఎఫ్‌జె పేర్కొంది.

విమర్శకుడు, కమ్యూనిస్టు, జర్నలిస్ట్

# “కవి గజ్జెల మల్లారెడ్డికి నూరేళ్ళు”



(1925 - 2025)

**నందిరాజు రాధాకృష్ణ**
సీనియర్ జర్నలిస్టు

వాక్చాతుర్యం, ఉపన్యాస పటిమ, మహోన్నత వ్యక్తిత్వం, ఉత్తమ జర్నలిస్టు లక్షణాలు కలిగి, కపటత్వంపై యుద్ధభేరి మోగించి గజ్జెల మల్లారెడ్డి నేటి తరానికి ఆదర్శనీయులు. రాయలసీమ ప్రాంతపు గుండె చప్పుడుగా ప్రాంతీయ అస్తిత్వాన్ని జీవన గమనాన్ని అక్షరబద్ధం చేసి జర్నలిస్టుగా గుర్తింపు పొందారాయన. ఆయన ఉపన్యాసాల కోసం చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఎడ్లబండ్లు కట్టుకుని హాజరయ్యేవారంటే ఆయన వాగ్ధాటి ఎంత ఆకర్షించేదో తెలుస్తుంది. మల్లారెడ్డి కవితా ఖండికలు నిప్పుకణికల్లాంటివని, కుండబద్దలు కొట్టినట్లు చెప్పే మనసత్త్వం వాటిలో కనిపిస్తుంది. కవిత్వాన్ని కలబోసి వార్తా శీర్షికలను నిర్వహించిన తొలి వ్యక్తిగా ఆయనను చెప్పుకుంటారు..

సామాజిక, రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక రంగాలలో తన మాత్రాఛందస్సు గేయాలతోయువతని, జనతని జాగృతి పరిచినడ్డి కవి, విమర్శకుడు, సంపాదకుడు, గొప్ప ఉపన్యాసకుడు, మంచి కమ్యూనిస్టు. మల్లారెడ్డి 1925, జులైలో కడపజిల్లా అంకాలమ్మ గూడూరు గ్రామంలో జన్మించారని పేర్కొంటున్నా, పల్లె సీమలలో ఆ రోజుల్లో పుట్టిన రోజులు నమోదు వేసినవారు అతి తక్కువని,, తమ పూర్వీకులు ఆయన పుట్టిన తేదీ ఇతమిత్థంగా ఎక్కడా నమోదు చేయలేదని ఆయన కుమారుడు (తొలుత ఈనాడు పాత్రికేయుడు, ఆ తరువాత బ్యాంక్ ఉద్యోగి) అశోక్ వెల్లడించారు. బాల్యదశలోనే తల్లిదండ్రులను కోల్పోయిన మల్లారెడ్డి అంకాలమ్మ గూడూరులో ప్రాథమిక విద్య పూర్తిచేశారు.

1943 నుంచి కడపజిల్లాలోనూ, రాష్ట్రంలోనూ కమ్యూనిస్టు ఉద్యమంలో, అభ్యుదయ సాహిత్య ఉద్యమంలో క్రియాశీలపాత్ర వహించిన మల్లారెడ్డి కమ్యూనిస్టుపార్టీకి, ముఖ్యంగా అరసంకు చేసిన సేవలు అనితర సాధ్యమైనవి. అరసం తరపున ఒక మడం తిప్పని మల్లయోధుడిలా సమస్త అరసేతరాలపై వ్యాసాలతో తీవ్ర ఉపన్యాసాలతో రాజీలేని యుద్ధం చేశారు. హిందీభాష అభ్యసించడానికి బెనారస్ వెళ్లగా, అక్కడ ఆయనకు వామపక్ష రాజకీయ భావాలకు పునాదులు ఏర్పడి, గొప్ప వ్యక్తిగా ఎదిగిన క్రమం స్ఫూర్తిదాయకం.

బెనారస్ నుండి తిరిగి వచ్చి, భారత కమ్యూనిస్టు పార్టీలో చేరారు. ప్రారంభంనుండి చురుకైన పాత్ర నిర్వహిస్తూ వచ్చారు. 1955లో శాసనసభ ఎన్నికలలో పోటీచేశారు. క్రమంగా వీరిదృష్టి రచన, జర్నలిజం వైపు మళ్లింది. ఆయనలో రాజకీయ సాహిత్య చైతన్యం సమపాళ్లలో సాగింది. 1959లో సమదర్శి పేరుతో వ్యాసాలు రాశారు. 1963లో మల్లారెడ్డి గేయాలు' పేరుతో కవిత్వం ప్రచురించారు. ఇది రాజకీయ, సామాజిక వ్యంగ్య వైభవంగా మాత్రాఛందస్సులో సాగి తెలుగు పాఠకలోకాన్ని ముగ్ధుల్ని చేసింది.

ఈ పాతికేళ్ళలో నేను కూడబెట్టుకున్న కీర్తిని నువ్వు పాతికకన్న తక్కువ కవితలతో తస్కరించావని నీమీద కేసు పెడుతున్నాను. ‘అంటూ ‘మల్లారెడ్డికి బహిరంగలేఖ’లో శ్రీశ్రీ నిందా స్తుతి చేయడం విశేషం. 1964లో కమ్యూనిస్టు పార్టీ చీలినప్పుడు కార్యవర్గంలో సభ్యులుగా ఉన్నారు. 1970-71లో విశాలాంధ్ర పత్రికకు సంపాదకులు. అరసం అధికారపత్రిక ‘అభ్యుదయ’ ఆగినప్పుడు వీచిక అనే సాహిత్య మాసపత్రికను అభ్యుదయ సాహిత్యోద్యమానికి వేదికను చేశారు. 1970 జూలై 4న శ్రీశ్రీ అధ్యక్షతన విరసం ఆవిర్భావ అనంతరం, తీవ్ర నిస్తబ్దతలోంచి అభ్యుదయ రచయితల ఉద్యమం పునర్నిర్మాణం కావడంలో మల్లారెడ్డి నిర్వహించిన పాత్ర, యాత్ర విశిష్టమైనవి.

గొప్పబాధ్యతతో రాంభట్ల, తుమ్మల, నిడమర్తి, ఏటుకూరి ప్రముఖులు సమష్టి కృషితో విజయం సాధించారు. రాష్ట్రమంతా నవలాసదస్సు, వాడుక భాషాసదస్సు, విమర్శనా సదస్సులు, అనేక జిల్లాలో అరసం శాఖల ఏర్పాటు జయప్రదంగా నిర్వహించారు. మద్రాసు అరసం అసంతృప్తులు తిరిగి అరసంలో విలీనమవడం మల్లారెడ్డి కృషే. 1973లో ఆఫ్రో-ఆసియా రచయితల మహాసభలు ఆల్మా-ఆటాలో జరిగినప్పుడు హాజరై రెండునెలలు సోవియట్ రష్యాలో పర్యటించారు. 1972-77 మధ్య

అరసం రాష్ట్రకార్యదర్శిగా పనిచేశారు. 1980లో అరసం సదస్సులు రాష్ట్ర వ్యాపితంగా జయప్రదంగా నిర్వహించారు. 1978–83లో 'ఈనాడు' దినపత్రికకు, 1983–89లో 'ఆంధ్రభూమి' దినపత్రికకు, 1989–91లో 'ఉదయం' దినపత్రికకు సంపాదకులుగా పనిచేశారు. 'ఈనాడు'లో పుణ్యభూమి, 'ఆంధ్రభూమి'లో చురకలు, పణ్యభూమి, 'ఉదయం'లో అక్షింతలు శీర్షికలు నిర్వహించారు. పాతికేళ్ళ పత్రికారంగంలో గణనీయమైన కృషిచేసి ఎరుపు ఆలోచనలతో పాఠక లోకాన్ని ఉర్రూతలూపారు.. మల్లారెడ్డి గేయాలు, శంఖారావం, మాటకచేరి, అక్షింతలు, దమ్మపథం, మనస్సాక్షి మొదలైనవి ముద్రితాలు. వాటిలో అక్షరాక్షరం ఒక వ్యంగ్య బాణం, ఒక అభ్యుదయ అగ్నికణం. మీడియా మొఘల్ గా ఖ్యాతి నొందిన కీ.శే. రామోజీరావు చేత కవీ అని పిలిపించుకున్న ఒకే ఒక జర్నలిస్ట్ మల్లారెడ్డి. సాహిత్య ఉద్యమ చైతన్యంతో ఎందరినో కదిలించిన మల్లారెడ్డి జీవితం చివరిదశలో ఆధ్మాత్మికత వైపు మొగ్గడం వామ పక్షవాదులకకు నచ్చలేదు.

గజ్జెల మల్లారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో గజ్జెల మల్లారెడ్డి జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేయడం ఒక విశేషం. ''మట్టిలోంచిమాణిక్యాలు పుట్టినట్టు కమ్యూనిజం లోంచి కవులుద్భవిస్తారనడానికి దాఖలా మల్లారెడ్డి. ఆరసం – విరసం మధ్య సాగిన సైద్ధాంతిక యుద్ధంలో తను ప్రేమించే మహాకవి శ్రీశ్రీపై తలపడటం విశేషం. కమ్యూనిజమే తనను కవిని చేసిందని అన్నారు. రష్యన్ కవి మయకోవస్కీ కవితా శిఖరాలనుంచి కమ్యూనిజంలోకి దూకుతున్నానని ఒక గీతంలో అన్న మల్లారెడ్డి "కమ్యూనిజంలోంచి కవితా శిఖరాలవైపు ఎగిరాడు, ఇప్పుడు కొన్నింటిని సొంతం చేసుకుంటున్నాడు.'' అని శ్రీశ్రీ ప్రశంసలందుకున్నారు. 1997 జులై 5న హైదరాబాద్ లో ఆయన కన్నుమూశారు. మల్లారెడ్డి తమ ప్రాంతవాసి కావడం గర్వకారణమని కడప జిల్లా వాసులు భావిస్తారు.

**(నందిరాజు రాధాకృష్ణ 98481 28215)**

# విలేకరులపై ఎంపీడీవో అనుచిత వ్యాఖ్యలు



నెల్లూరు జిల్లా చిలమత్తూరు మండల అభివృద్ధి అధికారి రమణమూర్తి స్థానిక విలేకరులపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన విలేకరులను దుర్భాషలాడుతూ చేసిన వ్యాఖ్యలు స్థానిక పాత్రికేయ వర్గాల్లో ఆగ్రహం రేకెత్తించాయి. .

**జర్నలిస్టుల ఆగ్రహం**

ఎంపీడీవో రమణమూర్తి చేసిన అనుచిత వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ స్థానిక విలేకరులు ఆందోళన చేశారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్న విలేకరులను దూషించడం అధికారుల స్థాయిని తగ్గిస్తుందని, ఇది పాత్రికేయుల గౌరవాన్ని దిగజారుస్తుందని చిలమత్తూరు విలేకరులు మండిపడ్డారు. ఇటువంటి వ్యాఖ్యలు ఈయన కేవలం విలేకరులపైనే చేయడం కాదు, ఇటీవల సచివాలయ ఉద్యోగులపై కూడా చేశారు. కొద్దిరోజుల కిందట ఎంపీడీవో సచివాలయం ఉద్యోగులపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు. తమ సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె నోటీసు ఇవ్వడానికి వచ్చిన సచివాలయ ఉద్యోగులపై ఎంపీడీవో రమణమూర్తి విరుచుకుపడ్డారు. 'ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమ్మె చేయండని ఎవడు చెప్పారు, సమ్మె చేస్తామంటూ నోటీసులు ఇస్తే తిరిగి షోకాజ్ నోటీసులు ఇస్తాను జాగ్రత్త' అంటూ చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. జరిగిన సంఘటన మరచిపోకముందే ఎంపిడివో రమణమూర్తి విలేకరులపై దురుసు వ్యాఖ్యలు చేయడం ఆయన వైఖరిని తెలియజేస్తున్నదని విలేకరులు పోలీసులకు ఫిర్యాదు చేసే సందర్భంలో వివరించారు. ఈ విషయమై స్థానిక విలేకరులు చిలమత్తూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మునీర్ అహ్మద్‌కు ఫిర్యాదు చేశారు. ఎంపీడీవోపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్‌విని ఆంధ్రప్రభ ఆంజనేయులు, ప్రజాశక్తి శంకర్, సాక్షి శ్రీధర్ రెడ్డి, విశాలాంధ్ర నరసింహారెడ్డి, బిగ్ టీవీ విశ్వనాథ్‌తో పాటు సురేందర్ రెడ్డి, నారాయణస్వామి, వేణు, వెంకటేష్ తదితరులు కలిసి డిమాండ్ చేశారు.

# పత్రికా సంపాదకుడిదా? యజమానిదా? పెత్తనం ఎవ్వరిది?

భండారు శ్రీనివాసరావు

పత్రిక యజమానికి తన పత్రిక గురించి ఆరా తీసే అధికారం ఉంటుందా?

ఇప్పటి రోజుల్లో అయితే ఇదొక ప్రశ్నే కాదు. ఆరా తీయడమేమిటి, వార్తలను అదుపు చేసే అధికారం కూడా వుంటుంది.

అయితే ఇది ఇప్పటి విషయం కాదు. కొంచెం అటూ ఇటూగా మూడు దశాబ్దాలు గడిచాయి. అప్పటి ఆంధ్రప్రభ దినపత్రికకు పొత్తూరి వెంకటేశ్వరరావు గారు ఎడిటర్.

విజయవాడలో రంగా హత్య దరిమిలా జరిగిన విధ్వంస కాండపై, రామోజీరావు గారు చైర్మన్‌గా ఉన్న ఎడిటర్స్ గిల్డ్ ఒక నిజనిర్ధారణ కమిటీ వేసింది. కుల్ దీప్ నాయర్, చెన్నై ఇండియన్ ఎక్స్ ప్రెస్ ఎడిటర్ జగన్నాథన్‌తో పాటు ఆంధ్రప్రభ ఎడిటర్ హోదాలో పొత్తూరి వెంకటేశ్వర రావు గారు కూడా అందులో ఒక సభ్యులు. పొత్తూరివారు విడిగా బెజవాడ వెళ్లి పరిస్థితులను పరిశీలించి ఒక నివేదిక పంపారు. అది ఎలా చేరిందో ఇండియన్ ఎక్స్ ప్రెస్ అధినేత రామనాద్ గోయంకాకు చేరింది. అది ఆయనకు రుచించినట్టు లేదు. వెంటనే వెంకటేశ్వర రావు గారికి ఒక లేఖ పంపారు. 'మీ నివేదిక నాకు దిగ్భ్రాంతితో కూడిన నిరుత్సాహాన్ని కలిగించింది' (I am appalled with your report) అన్నది దాని సారాంశం. గోయంకా యజమాని. పొత్తూరి వారు ఆయన దగ్గర ఒక ఉద్యోగి. అయినా అలా ఉత్తరం రాయడం ఆయనకు నచ్చలేదు. వెంటనే నిరసనగా రాజీనామా లేఖ గోయంకాకు పంపించారు.

గోయంకా నుంచి పిలుపు వచ్చింది, మద్రాసు వస్తున్నాను అక్కడికి రమ్మని. పొత్తూరిగారు వెళ్ళారు.

"నా ఎడిటర్ అభిప్రాయంతో విబేధించే స్వేచ్ఛ నాకు లేదా?" అని సూటిగా అడిగారు, రాజీనామా విషయం ప్రస్తావించకుండా గోయంకా. (Dont I have the freedom to differ with my editor?)

ఇంకా ఇలా అన్నారు.

"మన పత్రికలో పాఠకుల ఉత్తరాలు ప్రచురిస్తాము కదా. పత్రిక విధానాలతో విబేధించే ఉత్తరాలు కూడా వేస్తుంటాం. యజమానిగా ఒక విషయం మీ దృష్టికి తెచ్చాను. అది మీకు నచ్చలేదు. సరే! ఒక సాధారణ పాఠకుడికి వుండే ఈ వెసులుబాటు కూడా ఒక యజమానిగా నాకు లేదా చెప్పండి"

ఇలాంటి యజమానికి ఏ సంపాదకుడు అయినా ఏం జవాబు చెబుతారు.


అందుకే గుంభనగా వుండిపోయారు. రాజీనామా విషయం పట్టుబట్టలేదు.

గోయంకానే స్వయంగా రాజీనామా లేఖ పొత్తూరి వారి చేతిలో పెట్టి సాదరంగా సాగనంపుతూ అన్నారు.

"మీరు ఎడిటర్ గా ఉన్నంత కాలం మీరు మీ అభిప్రాయాలనే రాస్తూ వుండండి"

**66 months' jail without trial. Judiciary upheld the State's narration, played wait game. Pretrial punishment became normal under the guise of national security.**

Political activists, journalists and students by questioning, protesting and activities protect democracy, constitutional provisions and lead to good governance. Laws shouldn't be misapplied to silence voices of dissent. UAPA broke constitutional provisions of justice, liberty and dignity. Right to question authority leads to indefinite imprisonment. Constitutional principle, of innocent until proven guilty, is inverted. Dramatically the accused must prove the accusation is not prima facie true. Refusal of bail, punishment without conviction violate right to live, lead to loss of faith in the judicial system.






**Maria Corazon Sumulong Cojuangco Aquino the 11th and the first woman President of the Philippines.**


Corazon Aquino, called 'Cory,' named 'Mother of Philippines Democracy' was the first female president of the Philippines, from 1986 to 1992. She became prominent after the assassination of her husband, Senator Benigno 'Ninoy' Aquino Jr., in 1983, which sparked opposition to Ferdinand Marcos. A key figure in People Power Revolution, she united opposition forces and led a nonviolent movement that toppled Marcos in 1986, ending his 20 year dictatorship. Army supported her. As President, Aquino restored democratic institutions, released political prisoners, and introduced a new constitution in 1987. She faced challenges, including economic struggles, coup attempts, Communist insurgency, Islamist secession movements and criticism for political inexperience. Despite this, she prioritised peace, peace talks with Communists and Islamists, agrarian reform and rebuilding democratic norms. She stepped down in 1992 after one term, as per constitution. Aquino, a devout Catholic was born on 25.1.1933, in Tarlac, and died on 1.8.2009 at 76 with colon cancer.

**Deborah Tannen an American author, linguistic professor. She focused on genderlect theory of miscommunication between men and women.**



The Argument Culture: Moving from Debate to Dialogue' by Deborah Frances Tannen, explores how modern society adopted adversarial approach to communicate, favoring debate and confrontation over constructive dialogue. She argues this 'argument culture' permeates media, politics, law and personal interactions, framing issues as polarized battles. She critiques how this mindset stifles mutual understanding and problem-solving. She proposes dialogue that emphasizes listening, collaboration and finding common ground. Tannen highlights ventriloquising phenomenon- a person (woman) speaking for and as another (man).

**Camp David Accords signed on 17.9.1978 by Anwar Sadat of Egypt and Menachem Begin of Israel. US' Prez Jimmy Carter mediated.**



Camp David Accords were two agreements signed on 17.9.1978 by Israel PM Menachem Begin and Egypt Prez Anwar Sadat, after 12 days' secret negotiations by US Prez Jimmy Carter at Camp David the prez's retreat in Maryland. Accords solved Arab-Israeli conflict, proposing Palestinian self-governance in West Bank and Gaza Strip. Led to Egypt-Israel Peace Treaty on 26.3.1979. Egypt became the first Arab nation to recognize Israel. Israel agreed to withdraw from Sinai Peninsula, occupied in 1967 Six-Day War. Established diplomatic and economic relations btn Egypt and Israel. US promised military and economic aid to both. Palestinian issues are not resolved. Sadat and Begin got Nobel Peace Prize in 1978. Accords were opposed in Arab world. Egypt was suspended from Arab League. Sadat was killed in 1981.

---



**Dag Hammarskjold Secretary General, UNO was killed on 18.9.1961 in the mysterious crash, near Ndola, Northern Rhodesia (Zambia) of Sweden aircraft, chartered for ceasefire negotiations during Congo Crisis.**

Dag Hammarskjöld was Swedish economist, diplomat. He was the second Secretary General of the United Nations from 1953 until his death in 1961. He is known for his commitment to peacekeeping operations and shaping the role of Secretary General as an active force in global politics. His tenure at the United Nations was marked by a series of complex international crises viz Suez Canal dispute, Congo Crisis, and conflicts in Middle East. Despite challenges, he was committed to the principles of diplomacy and international cooperation. His establishment of United Nations Emergency Force in Suez Crisis set precedent for United Nations peace missions. He intervened directly in conflicts, mediated disputes, and drew attention to global issues. This proactive approach transformed the Secretary General's role from administration to global leadership. Hammarskjöld died on 18.9.1961 in a plane crash under mysterious circumstances while en route to negotiate ceasefire in Congo Crisis. He was awarded Nobel Peace Prize later that year. He was born on 29.7.1905 in Jönköping, Sweden.

# ఈపిఎఫ్‌వో సేవల సరళీకరణ

బెంగుళూరులో జరిగిన ఈపిఎఫ్‌వో సమావేశంపై పెన్షన్‌దారులు పెట్టుకున్న ఆశలు వమ్మయ్యాయి. పెన్షన్ మొత్తాన్ని 7500 చేస్తారనే ప్రచారం ముమ్మరంగా సాగింది. దీంతో బెంగుళూరు సమావేశం పెన్షన్ పొందేవారికి మరింత లాభం చేకూరుస్తుందని ఆశించినా ఫలితం దక్కలేదు. అయితే సేవలను మరింతగా సరళీకృతం చేస్తూ తీసుకున్న నిర్ణయాలు ఖాతాదారులకు ఎంతగానో ఉపయోగపడతాయి.

ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) తన సేవలను మరింత వినియోగదారుల అనుకూలంగా మార్చుతూ కీలక నిర్ణయాలు తీసుకుంది. పాక్షిక ఉపసంహరణలను సరళీకృతం చేసి, అర్హత కలిగిన నిల్వల నుంచి వంద శాతం వరకు డబ్బు తీసుకునే అవకాశం కల్పించింది. అంతేకాకుండా ఖాతాలో 25 శాతం చందాను కనీసనిల్వగా నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో మిగిలిన 75 శాతాన్ని పూర్తిగా ఉపసంహరించుకునే వెసులుబాటు లభిస్తుంది. కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఆధ్వర్యంలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) బెంగుళూరులో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. ఫలితంగా దేశవ్యాప్తంగా ఏడు కోట్ల మంది చందాదారులు ప్రయోజనం పొందనున్నారు.

**ఉపసంహరణ నిబంధనల్లో సరళీకరణ**

గతంలో పాక్షిక ఉపసంహరణల కోసం 13 రకాల సంక్లిష్ట నియమాలు అమల్లో ఉండేవి. వీటిని విలీనం చేసి మూడు ప్రధాన విభాగాలుగా వర్గీకరించారు.

**అత్యవసర అవసరాలు:** అనారోగ్యం, విద్య, వివాహం వంటి కారణాలు ఇందులోకి వస్తాయి.

**గృహ సంబంధిత అవసరాలు:** ఇంటి నిర్మాణం, మరమ్మత్తులు మొదలైనవి.

**ప్రత్యేక పరిస్థితులు:** ఇకపై ఎలాంటి నిర్దిష్ట కారణాలు చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో ప్రకృతి విపత్తులు, సంస్థ మూసివేత, ఉద్యోగ నష్టం వంటి వివరాలు తప్పనిసరి కాగా, ఇప్పుడు అవి అవసరం లేదు. దీంతో క్లెయిమ్‌ల తిరస్కరణలు, ఫిర్యాదులు తగ్గుతాయి.

ఈ మూడు కేటగిరీల కింద చందాదారులు తమ అర్హత నిల్వల నుంచి (ఉద్యోగి, యజమాని వాటాలు కలిపి) వంద శాతం వరకు ఉపసంహరించుకోవచ్చు. అంతేకాకుండా వివాహం, విద్య కోసం ఉపసంహరణల సంఖ్యను పెంచారు. గతంలో సర్వీసు కాలంలో మూడుసార్లు మాత్రమే అవకాశం ఉండగా, ఇప్పుడు విద్య కోసం 10 సార్లు, వివాహానికి 5 సార్లు తీసుకోవచ్చు. పాక్షిక ఉపసంహరణకు కనీస సర్వీసు కాలాన్ని 12 నెలలకు తగ్గించారు.

**ఇతర ముఖ్య మార్పులు**

**ఈపీఎఫ్‌వో 3.0**: సేవలను కోర్ బ్యాంకింగ్ తరహాలో నిర్వహించేందుకు, పీఎఫ్ సర్వీసులను ఆధునీకరించేందుకు ఈపీఎఫ్‌వో 3.0కు సీబీటీ ఆమోదం తెలిపింది. దీన్ని విడతలవారీగా అమలు చేయనున్నారు.

వేచి ఉండే కాలం పెంపు: ముందస్తు ఉపసంహరణ తుది సెటిల్‌మెంట్‌కు వేచి ఉండే కాలాన్ని 2 నెలల నుంచి 12 నెలలకు పెంచారు. ముందస్తు పింఛను నిధి (ఈపీఎస్) ఉపసంహరణకు 2 నెలల నుంచి 36 నెలలకు పొడిగించారు.

**జరిమానాల తగ్గింపు:** ఆలస్యమైన పీఎఫ్ చెల్లింపులపై జరిమానాలను తగ్గించారు. ఇతర వ్యాజ్యాలు పరిష్కరించేందుకు 'విశ్వాస్' పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం ఆరు నెలలు అమల్లో ఉంటుంది. అవసరమైతే మరో ఆరు నెలలు పొడిగించవచ్చు.

**పింఛనుదారులకు సౌకర్యం:** ఈపీఎస్ 95 పింఛనుదారులకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (డీఎల్‌సీ) సేవలను ఇంటి వద్దే అందించనున్నారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపీపీబీ)తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒక్కో సర్టిఫికెట్‌కు రూ. 50 ఖర్చును ఈపీఎఫ్‌వో భరిస్తుంది.

**అక్టోబరు ఈసీఆర్ గడువు:** అక్టోబరు నెలకు ఎలక్ట్రానిక్ చలాన్ కమ్ రిటర్న్ (ఈసీఆర్) చెల్లింపు గడువును 22వ తేదీ వరకు పొడిగించారు.

ఈ మార్పులతో వేతన జీవుల ఖాతాల్లో నిల్వలపై మంచి వడ్డీ రేటు పొందే అవకాశం పెరుగుతుందని ఈపీఎఫ్‌వో అధికారులు తెలిపారు. మొత్తంగా ఈ నిర్ణయాలు చందాదారులకు ఆర్థిక సౌలభ్యం, సరళతను అందిస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

మరోవక్క పెన్షన్ మొత్తాన్ని పెంచుతూ ఎటువంటి నిర్ణయం తీసుకోనందువల్ల పెన్షన్‌దారుల్లో ఆగ్రహం పెల్లుబుకుతోంది. పలు రాష్ట్రాల్లో వృద్ధాప్య పెన్షన్‌గా ఇస్తున్నంత మొత్తం కూడా రాకపోవడం కారణంగా చెప్పవచ్చు. దీనిపై ఆందోళన చేసేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల్లోని పెన్షన్ దారులు సంసిద్ధమవుతున్నారు.

# జర్నలిస్టు ఉద్యమ విజయగాథలు - పాకిస్తాన్

## అబ్‌తక్ న్యూస్‌లో చారిత్రాత్మక విజయం

పోరాటం లేనిదే కనీస హక్కులను కూడా సాధించలేం. చేసిన పనికి తగిన వేతనాలు పొందాలన్నా పోరాటం చేయక తప్పదు. ఉద్యమ బాట పట్టిన తరువాతనే చరిత్రాత్మక విజయం సాధించడం సాధ్యమైంది. కనీస వేతనం కంటే తక్కువ వేతనాలు, నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు వాకౌట్ నిర్వహించి కార్యాలయాన్ని తాళాలు వేసిన తర్వాత రావల్పిండి-ఇస్లామాబాద్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఆర్ఐయుజె) అబ్‌తక్ న్యూస్‌లోని ఉద్యోగులకు ఒక చెప్పుకోదగ్గ విజయాన్ని అందించింది. ఈ విషయాన్ని యూనియన్ పాకిస్తాన్ మీడియా జర్నలిస్టు యూనియన్‌కి చేరవేసింది. యాజమాన్యంతో 10 గంటల పాటు తీవ్ర చర్చలలో పాల్గొంది, పాకిస్తాన్ మీడియా పరిశ్రమ అంతటా జవాబుదారీతనం కోసం కార్యాలయ ప్రతిష్టంభనను శక్తివంతమైన ఉదాహరణగా మార్చింది. ఫలితంగా, కంపెనీ 24 గంటల్లోపు పెండింగ్‌లో ఉన్న అన్ని జీతాలను క్లియర్ చేయడానికి అంగీకరించింది, ప్రతీకార చర్యలకు పాల్పడబోమని హామీ ఇచ్చింది. ఈ విజయం ఒక శక్తివంతమైన ఉదాహరణను నెలకొల్పింది, యూనియన్లు న్యాయమైన వేతనాలు, గౌరవం కోసం వ్యక్తిగత పోరాటాలను సమిష్టి చర్యగా మార్చగలవని నిరూపిస్తుంది.

## *జాతీయ నిరసనతో కదిలిన యంత్రాంగం*

వేతనాల చెల్లింపులో జాప్యం, బకాయిలు, ఉద్యోగుల తొలిగింపు తదితర అంశాలపై జర్నలిస్టుల జాతీయ నిరసన పాకిస్తాన్ పాలకవర్గాన్ని కదిలించింది. ఈ సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా ప్రభుత్వ సమాచార శాఖ రాష్ట్రాల మంత్రులు, ఆర్థిక శాఖ ప్రతినిధులతో కమిటీని నియమించింది. ఇస్లామాబాద్ నేషనల్ అసెంబ్లీలో సభ జరుగుతుండగా అసెంబ్లీ గ్యాలరీ నుంచి పాకిస్తాన్ జర్నలిస్ట్ యూనియన్ల ఆధ్వర్యంలో విలేకరులు సమిష్టిగా వాకౌట్ చేశారు. ఈ సంఘటన జూన్ 23, 2025న చోటు చేసుకుంది. మీడియా రంగంలో తొలగింపులు, వేతన చెల్లింపుల్లో జాప్యం, బకాయిలు చెల్లించకపోవడం తదితర అంశాలపై నిరసన ప్రకటించేందుకు ఈ సందర్భాన్ని వినియోగించుకున్నాయి. సమస్య తీవ్రతను ప్రజల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ఈ అవకాశం ఎంతగానో ఉపయోగపడింది. జాంగ్ గ్రూప్ నేతృత్వంలో మీడియా రంగంలో అకస్మాత్తుగా తొలగింపులు, జీతాలు చెల్లించకపోవడం ఫలితంగా ఈ చర్య జరిగింది. పంజాబ్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (పియుజె) నుండి యూనియన్ ప్రతినిధులు లాహోర్‌లో కనీసం 127 మంది ఉద్యోగులను, రావల్పిండిలో 31 మంది ఉద్యోగులను నోటీసు లేదా ఎటువంటి పరిహారం చెల్లించకుండా తొలగించారని నివేదించారు. ఈ చర్యతో మీడియా రంగంలో వందలాది కుటుంబాలను ఆదాయం లేకుండా చేసింది. పరిశ్రమ అంతటా ఆందోళన చెలరేగింది. పిటివి, రేడియో పాకిస్తాన్‌తో సహా దేశ మీడియా సంస్థలలో దీర్ఘకాలిక వేతన జాప్యాలపై కూడా వాకౌట్ దృష్టిని ఆకర్షించింది. జర్నలిస్టుల ఫిర్యాదులను పరిష్కరించడానికి, వేతన బకాయిల పరిష్కారానికి ఈ మంత్రులు, అధికారులతో కూడిన ఒక ప్రతినిధి బృందం ఏర్పడింది.




# విశ్రాంత పాత్రికేయుల కేదీ భరోసా?

**చొప్పరపు కృష్ణారావు**

సంక్షేమంలో ఛాంపియన్లుగా పేరుపొందిన తెలుగు రాష్ట్రాలు పాత్రికేయుల సంక్షేమాన్ని మాత్రం పక్కన పెడుతున్నట్లు ఉన్నది. 1000 నుంచి 2500 రూపాయల పిఎఫ్ పెన్షన్ మాత్రమే అందుకుంటూ విశ్రాంత జీవితాన్ని నానాపాట్లు పడుతూ గడుపుతున్న 60 ఏళ్ళు పైబడిన విశ్రాంత పాత్రికేయులను పట్టించుకోవడంలేదని కేంద్ర ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి, మన తెలుగు రాష్ట్రాల్లో గౌరవప్రదమైన జీతభత్యాలు ఇస్తూ పిఎఫ్ చందాలు కడుతూ పాత్రికేయులకు అండగా, ఆలంబనగా నిలుస్తున్న సంస్థలు పరిమితమే, ఉద్యోగ భద్రత, నెలవారి వేతనం వస్తుందన్న గ్యారెంటీ లేకుండా జీవితాన్ని గడిపే పాత్రికేయులే ఇప్పుడు ఎక్కువగా ఉన్నారు. అటువంటివారు రిటైర్ అయిన తర్వాత కూడా కనీస అవసరాలు తీరక నరకయాతన పడుతున్నారు. ఉద్యోగంలో ఉన్నంతకాలం సమాజంలోని అన్ని వర్గాల కోసం పాటుపడిన పాత్రికేయులు రిటైర్ అయ్యాక ఎవరూ పట్టించుకోని దైన్య స్థితిలో బతుకుతున్నారంటే అతిశయోక్తి కాదు. అక్షరాన్ని నమ్ముకొని ఉన్న వేలాదిమంది పాత్రికేయుల పరిస్థితి అసంఘటిత రంగ కార్మికుల కంటే తీసికట్టుగా తయారైంది. నిజానికి తెలుగు రాష్ట్రాలు తప్ప దేశంలో మరో 19 రాష్ట్రాలు విశ్రాంతి పాత్రికేయులకై పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నాయి, మధ్యప్రదేశ్ ప్రభుత్వం అత్యధికంగా నెలకు 20,000 చొప్పున పెన్షన్‌ను 60 ఏళ్లు పైబడిన పాత్రికేయులకు అందజేస్తోంది. అస్సాంలో నెలకు 5000, చత్తీస్‌గఢ్ పదివేలు, గోవా పదివేలు, హర్యానా 10000, మన పక్కనే ఉన్న కర్ణాటక 10,000 కేరళ 11,000 చెల్లిస్తున్నాయి. పంజాబ్‌లో 12000, రాజస్థాన్‌లో 15000. తమిళనాడులో 12,000. త్రిపురలో 10000 చొప్పున విశ్రాంత జీవితం గడుపుతున్న పాత్రికేయులకు పెన్షన్‌గా అందజేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలు వందల కోట్ల నిధులతో లక్షల మందికి సామాజిక పెన్షన్లు అందజేస్తున్నాయి. అయితే అర కొర ఆదాయంతో రిటైర్మెంట్ జీవితాన్ని గడుపుతున్న పాత్రికేయులకు పెన్షన్ వసతి కల్పించడానికి మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నాయి. తెలంగాణలో ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీ గత ఎన్నికల ముందు తన మేనిఫెస్టోలో పాత్రికేయులకు పెన్షన్ ఇస్తామంటూ వాగ్దానం చేసిన సంగతి తెలిసిందే. ఇటీవలే ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కలిసి ఆ వాగ్దానాన్ని గుర్తు చేశారు విశ్రాంత పాత్రికేయులు. త్వరలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిసి వినతి పత్రం సమర్పించనున్నారు. రిటైర్డ్ జర్నలిస్టులకు దేశమంతా ఒకే పెన్షన్ విధానం కావాలని సీనియర్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సైతం తీర్మానం చేసింది, అక్షరాన్ని నమ్ముకుని సమాజానికి మార్గం మార్గదర్శనం చేసిన వయోధికులకు పాలకులు అండనివ్వాలి,

## కొండా లక్ష్మారెడ్డి కన్నుమూత



హైదరాబాద్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ పూర్వ అధ్యక్షులు, న్యూస్ సర్వీస్ సిండికేట్ మేనేజింగ్ డైరెక్టర్, మాజీ శాసనసభ్యులు కొండా లక్ష్మారెడ్డి అక్టోబరు 13న కన్నుమూశారు. జర్నలిజంపై ఉన్న మక్కువతో 1980 దశకంలో న్యూస్ సర్వీస్ సిండికేట్‌ను ప్రారంభించిన కొండా లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశారు. చేవెళ్ల శాసనసభ్యునిగా వ్యవహరించారు. హైదరాబాద్ లోక్‌సభకు కాంగ్రెస్ పార్టీ నుంచి రెండుసార్లు పోటీ చేశారు. ఆయన మృతి పట్ల నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ ( ఎన్ఏజె) సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య, కోశాధికారి ఎ.అమరయ్య, జండర్ ఈక్విటీ కౌన్సిల్ కో చైర్‌పర్సన్ కె.మంజరి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపిడబ్ల్యూజేఎఫ్ ) అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, ,ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ల( ఏపీ బీజేఏ ) కన్వీనర్లు వి.శ్రీనివాసరావు, కె.మునిరాజులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# ఫెడరేషన్ గాజువాక యూనిట్ దీపావళి వేడుకలు



ఐక్యతతో జర్నలిస్టులు తమ హక్కులను సాధించుకోవాలని తీర్మానించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ గాజువాక యూనిట్ ఆధ్వర్యంలో అక్టోబరు19న దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గాజువాక యూనిట్ అధ్యక్షుడు పితాని సూర్యప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. యూనియన్ సభ్యుడికి ఎంతగా మేలు చేయాలన్నదే తమ తపన అని అన్నారు. గాజువాకలో ఫెడరేషన్ ఇకపై జర్నలిస్టుల సంక్షేమంపై మరింతగా దృష్టి సారిస్తుందని వివరించారు. ప్రభుత్వపరంగా జర్నలిస్టులకు దక్కాల్సిన హక్కుల కోసం రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. గౌరవ అధ్యక్షుడు డి. నారాయణరావు యూనిట్ కృషిని కొనియాడారు. జర్నలిస్టులు సమాజంతో మరింత మమేకమై పనిచేయాలని, ప్రజా సమస్యలను వెలికి తెచ్చేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గాజువాక యూనిట్ నాయకత్వం చేసిన కృషిని ఆయన కొనియాడారు. సంఘం గౌరవ సలహాదారు సీనియర్ జర్నలిస్ట్ ఎం. కామేశ్వరరావు మాట్లాడుతూ ఫెడరేషన్ గాజువాక యూనిట్ పటిష్టంగా ఉందని, నాయకుల పనితీరును అద్భుతమని ప్రశంసించారు. కార్యక్రమానికి యూనిట్ కార్యదర్శి ఎన్. నాయుడు బాబు స్వాగతం పలికారు. తాము చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. దీపావళి సందర్భంగా ఏర్పాటుచేసిన బహుమతులను తొలుత సీనియర్ జర్నలిస్టులు ఐ. కృష్ణమూర్తి, ఎన్ఎస్ఆర్ గుప్తాలకు అందజేశారు. సభ్యులందరికీ బాణాసంచా, స్వీట్, కుక్కర్ ను బహుకరించారు. ఆదివాసి జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నాయకుడు ఓ ప్రసాదరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారు రాజు, ఉపాధ్యక్షులు ఎం.వి. గిరి, టి. రమణా రావు, ట్రెజరర్ గొడబ రాంబాబు, లీడర్ సన్యాసి రావు, కే.ఏ. దొర, సహాయ కార్యదర్శి జి. రాజు, సంఘం నాయకులు జి.ఆనంద్, నూకరాజు, బత్తిన రాజు, రాము, కనకరాజు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు. దీపావళి వేడుకలను వైభవంగా నిర్వహించిన యూనిట్ నాయకత్వాన్ని జర్నలిస్టులు అభినందించారు.



## జర్నలిస్టు వెంకటేశ్వర రెడ్డి మృతి

ప్రముఖ దినపత్రిక విలేఖరి ఇడమ కంటి వెంకటేశ్వర రెడ్డి (48) గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కన్నుమూశారు. ఆరోగ్యం సహకరించకపోవడంతో మంగళగిరి బ్యాంకు కాలనీలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. కొద్ది నెలల క్రితం నిడమర్రు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆ తర్వాత నుంచి పూర్తిగా ఇంటికే పరిమితమయ్యారు. జర్నలిస్టుగా ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు ఆయనను మంగళగిరి ఆసుపత్రికి తరలించారు. వెంకటేశ్వర్ రెడ్డి మృతి పట్ల గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పట్నాల సాయికుమార్, మహేష్‌లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఏపీయూడబ్ల్యూజేఎఫ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నిసార్లు విన్నవించిన బుట్టదాఖలు చేస్తుండడంపై తీవ్ర అసహనాన్ని వ్యక్తపరిచింది. కర్నూలు కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో అక్టోబరు 11న ఏపీయూడబ్ల్యూజేఎఫ్ నగర కమిటీ సమావేశాన్ని నగర అధ్యక్షుడు ఎం.శివశంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి బి.మద్దులేటి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గోరంట్లప్ప ముఖ్యం తిథులుగాహాజరై జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి సర్కార్ ఏర్పాటై 18 కెలలు గడచిపోయినా అక్రిడిటేషన్ల మంజూరులో తీవ్ర జాప్యం చేస్తోందని మండిపడ్డారు. ఆర్థిక అంశాలకు సంబంధంలేని అక్రిడిటేషన్ల మంజూరుపై కూటమి ప్రభుత్వ అలసత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు ఇస్తామని చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు స్వయంగా ప్రకటించినా

## ప్రభుత్వానికి ఫెడరేషన్ వినతి

అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని ప్రస్తావించడం లేదన్నారు. మంత్రుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉప సంఘం ఇప్పటి వరకు చేసిన ప్రతిపాదనలు ఏమిటో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నంద్యాల సమావేశంలో మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇల్లు కట్టించి ఇస్తానని చేసిన హామీని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఆ బాధ్యత తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల రక్షణకు తగిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాల్సి ఉండగా పలువురు జర్నలిస్టులపై, మీడియా సంస్థలపై కేసులు బనాయించి జర్నలిస్టులను భయభ్రాంతానికి గురిచేసే ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. జర్నలిస్టులపై దాడులు జరిగితే నిరోధించేందుకు అవసరమైన రక్షణ కమిటీని వేయాల్సి ఉండగా ఇప్పటివరకు ఆ కమిటీల ప్రస్తావన కూడా చేయడం లేదన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం అక్టోబర్ 20వ తేదీ తరువాత జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలకు పిలుపు ఇస్తామని చెప్పారు. నగర అధ్యక్షుడు ఎం.శివశంకర్ మాట్లాడుతూ.. కర్నూలు నగరంలోని పదుల సంఖ్యలో జర్నలిస్టులు వృత్తి నిర్వహణ చేస్తున్నారని, వారందరికీ ఇంటి స్థలం ఇప్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రస్తుతం కొందరికీ స్థలాలు ఇచ్చిన వాటికి తగిన ఎన్ఒసీలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ ఫొటో గ్రాఫర్ డి. హుస్సేన్, నగర కార్యదర్శి ఎర్రమల, నగర కమిటీ గౌరవాధ్యక్షుడు శివకుమార్, సీనియర్ రిపోర్టర్లు చంద్ర, నర్సిరెడ్డి, మణిబాబు, శీను, బ్రహ్మయ్య, ఫొటో గ్రాఫర్ రాము పాల్గొన్నారు.






# పత్రికా స్వేచ్ఛను హరించడం తగదు: ఏపీడబ్ల్యూజేఎఫ్

పత్రికా స్వేచ్ఛను హరించడం తగదని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ జి మద్దయ్య యాదవ్, బనగానపల్లె డివిజన్ అధ్యక్షులు జి సర్వేశ్వర రెడ్డిలు పేర్కొన్నారు. బనగానపల్లెలో అక్టోబరు 17న తహసీల్దార్ కార్యాలయం ముందు సాక్షి దినపత్రికపై రాష్ట్ర ప్రభుత్వం వేధింపులు అక్రమ కేసులకు నిరసనగా ఏపీడబ్ల్యుజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ మంజుల రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛపై రక్షించాల్సిన పోలీసులు దాడి చేయడం దారుణం అన్నారు. సాక్షి పత్రిక ఎడిటర్ పై, జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలు రాష్ట్ర ప్రభుత్వం విడనాడాలన్నారు. విచారణ పేరుతో పోలీసులు హైదరాబాద్, నెల్లూరు కార్యాలయాలలో గంటల తరబడి విచారణ చేయడం సమంజసం కాదన్నారు. పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా వ్యవహరిస్తున్న ఈ విధానాన్ని మానుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ బనగానపల్లె నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఆంధ్ర అక్షర రామచంద్రారెడ్డి, సూర్య నరసింహారెడ్డి, కార్యదర్శి స్వతంత్ర న్యూస్ షాషావలి, మండల గౌరవ అధ్యక్షులు ఎం. రఘురామిరెడ్డి , మండల అధ్యక్షులు చంద్రశేఖర్, కార్యదర్శి బాల చెన్నయ్య, ఉపాధ్యక్షులు సైతం మధు, సూర్య రాజేష్ , జర్నలిస్టులు నగేష్, సుబ్బయ్య, రాజ్ న్యూస్ వేణుగోపాల్, శ్రీకాంత్, నందిధాత్రిక కుమారస్వామి, మనోహర్, వెంకట రాముడు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు అనిల్ కుమార్ మృతి



నవ తెలంగాణ సంగారెడ్డి డెస్క్ ఇన్‌చార్జ్, సీనియర్ జర్నలిస్టు ఎ.అనిల్ కుమార్ అక్టోబరు 16న గుండెపోటుతో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. సదాశివపేటకు చెందిన అనిల్‌కుమార్ జర్నలిస్టుగా నవతెలంగాణ దినపత్రికలో పనిచేస్తున్నారు. అనిల్ కుమార్ మరణం జిల్లాలోని జర్నలిస్టులకు తీరనిలోటు. ఆయన మృతికి నేషనల్ అలయెన్స్ అఫ్ జర్నలిస్ట్సు తెలంగాణ శాఖ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

# రిపోర్టింగ్ ఓ వార్



అల్లికల నుంచి అంతరిక్షం దాకా అన్నిట్లో ఆడవాళ్ళ జాడలు కనిపిస్తున్న అదింకా పురుష ప్రపంచమే. అసలు ఆ జాడలు కూడా లేని కాలం ఎలా ఉండిందో! అలాంటి కాలంలో పురుషాధిక్య రంగాల్లోకి స్త్రీలు ధైర్యంగా అడుగుపెట్టడమే ఓ సమరం. పెట్టాక బాధ్యతల కోసం ఒక పోరాటం. అలా పోరాడి పురుషులు సాధించలేని టాస్కులను ఛేదించి తర్వాత తరాల అమ్మాయిలకు ఓ పాత్‌ను క్రియేట్ చేశారు కొందరు. అలాంటి వారిలో ఒకరు ప్రభా దత్. ఈ దేశపు తొలి మహిళ వార్ జర్నలిస్ట్ ప్రభా దత్ గురించి....

బిల్లా రంగా పేరు వినే ఉంటారు. గీత, సంజయ్ చోప్రా అనే ఇద్దరు స్కూల్ పిల్లలను ఎత్తుకెళ్లిపోయి వాళ్ళను హత్య చేసిన హంతకులు. మరణశిక్షతో జైల్లో ఉన్న ఆ బిల్లా రంగాలను ఇంటర్వ్యూ చేయడానికి ఒక జర్నలిస్టు అనుమతిని కోరారు. 'నో' అన్నారు అఫీషియల్స్. ఆ 'నో' ను సవాలు చేస్తూ కోర్టుకు వెళ్లి ఇంటర్వ్యూకు పర్మిషన్ తెచ్చుకొని ఆ ఇద్దరి మరణశిక్ష అమలుకు ముందు వాళ్లను ఇంటర్వ్యూ చేశారు ఆ జర్నలిస్టు. వనస్పతి లిమిటెడ్ పేరు కూడా వినే ఉంటారు. ఈ సంస్థ అమ్మే నేతిలో పందికొవ్వు కలుస్తుందని ఇన్వెస్టిగేటింగ్ రిపోర్టింగ్ చేశారు ఆ జర్నలిస్టు. అంతేకాదు ఎయిమ్స్ లోని మెడికల్ స్కామ్‌ను బయటకు తీశారు. ఆ జర్నలిస్టు పేరే ప్రభా దత్. 1965లో జరిగిన ఇండియా–పాకిస్తాన్ యుద్ధాన్ని వార్‌ఫీల్డ్ లోంచి రిపోర్ట్ చేసిన వీరనారి. దేశపు ఫస్ట్ ఉమెన్ వార్ కరస్పాండెంట్‌గా చరిత్ర సృష్టించారు. బక్క పల్చటి దేహం, కాటన్ చీర తలకు హెల్మెట్‌తో యుద్ధ ట్యాంకుల వెనక నుంచి యుద్ధాన్ని కలంతో కవర్ చేసిన ఆమె ఇమేజ్ తర్వాత తరాల జర్నలిస్టులు ఎందరికో ప్రేరణ ఇచ్చింది. అందుకే ఆమెను చమేలీదేవి జైన్ అవార్డు వరించింది. ప్రభా దత్ ఏం చేసినా సెన్సేషనే. ఆమె (మగాళ్ళ రాజ్యం) జర్నలిజంలోకి అడుగుపెట్టడమే మహా సంచలనం.

**జర్నలిజం, వార్ రిపోర్టింగ్**

ప్రభాదత్ ఇరవైల్లోనే జర్నలిజంలోకి వచ్చారు. ఇంటర్వ్యూలో ఫ్లవర్ ఎగ్జిబిషన్ కవర్ చేసే డ్యూటీని సూచించారట ఎడిటర్. అంతకన్నా గొప్ప విషయాలనే మహిళలు రిపోర్టింగ్ చేయగలరు అని అతనితో వాదించి మెప్పించి ఫ్లవర్ ఎగ్జిబిషన్ రిపోర్టింగ్‌ను తిరస్కరించి కీలకమైన అసైన్మెంట్స్‌కి ఎస్ అనిపించుకున్నారు. అలాంటి ధీర ఇండియా–పాకిస్తాన్ వార్ రిపోర్టింగ్‌ను వదులుకుంటారా? అప్పుడు ఆమె హిందుస్తాన్ టైమ్స్‌కి పని చేస్తున్నారు. తనకు వార్ అసైన్మెంట్ ఇవ్వమని రిక్వెస్ట్ చేయలేదు డిమాండ్ చేశారు. ఎడిటర్ దగ్గర నుంచి నో అనే జవాబే వచ్చింది. అప్పుడు ఆమె స్మార్ట్ స్టెప్ తీసుకున్నారు. పంజాబ్‌లో



# ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లు



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నవంబర్ 5న పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణలు తెలిపారు. స్థానిక అక్కయ్యపాలెం జంక్షన్‌లో అక్టోబరు 10న ఒక ప్రైవేటు హోటల్లో ఎపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, బ్రాడ్ కాస్ట్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్‌ల కార్యవర్గ సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులంతా పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు.. నవంబర్ 5న రోటరీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించడంతోపాటు కొన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రతి ఏటా అన్నదానం, వస్త్రదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా ఉత్సాహపూరిత వాతావరణంలో పలు కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా శాఖలకు తలమానికంగా కార్యక్రమాలు నిర్వహించే విశాఖపట్నంలో త్వరలో రాష్ట్ర మహాసభ నిర్వహించేందుకు బాధ్యత తీసుకున్నామని కనుక మరింత చురుకుగా జిల్లా శాఖను పనిచేయించడంపై దృష్టి సారించాలని కార్యవర్గం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.. తెలుగు రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లాకార్యదర్శి జి.శ్రీనివాస్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి. రవికుమార్, వి.ఎన్.ప్రసాద్ ఉపాధ్యక్షులు బి శివప్రసాద్,ఎన్ రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ నగేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆనంద్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్, స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డి.చక్రధరరావు, హరి, కె.వి శర్మ , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

---

ఉన్న తన పేరెంట్స్‌ను చూడ్డానికి వెళుతున్నానని సెలవుకు దరఖాస్తు పెట్టుకున్నారు. వెంటనే మంజూరయింది. పెట్టే బేడా సర్దుకొని నేరుగా ఖేమ్ కరన్‌కి బయలుదేరారు. ప్రభ యుద్ధ రంగంలో నిలబడి ఏ రోజు కా రోజు యుద్ధ విషయాల రిపోర్టింగ్ రిపోర్టును పత్రిక ఆఫీసుకు పంపసాగారు. పట్టుదలకు పోయి మొదట్లో ఆ రిపోర్టును పక్కన పెట్టినా తర్వాత ఆమె రిపోర్ట్ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూసేవాళ్ళు పత్రిక ఆఫీసులో. ప్రభ కన్విక్షన్, పర్ఫెక్షన్ అలాంటిదే మరి. రేడియోల ముందు చెవులు ఎక్కించుకొని మరి కూర్చునే వారట శ్రోతలు ఆమె రిపోర్టింగ్ విషయాలను వినడానికి. మిడిమిడి జ్ఞానం ఆమె డిక్షనరీలోనే లేదు. సంపూర్ణ అవగాహన, స్పష్టతతోనే వెళ్లేవారు ఎక్కడికైనా. పనితోనే గాని వ్యక్తిగత చరిష్మాకు ఎప్పుడూ



ప్రాధాన్యం ఇవ్వలేదు. తన జీవితమే రిస్కులో పడేంత ప్రమాదకరమైన రిపోర్టింగ్ చేశారు. బెదిరింపులు, భౌతిక దాడులను ఎదుర్కొన్న సందర్భాలూ ఉన్నాయి. అయినా ప్రభ వెనుకడుగు వేయలేదు. తను నమ్మిన దాని పట్ల దృఢచిత్తంతో సాగిన ఆమె బ్రెయిన్ హేమరేజ్‌తో హఠాన్మనడానికి గురయ్యారు. జర్నలిజంలో ఆమె చూపిన తెగువ, ధైర్యం మహిళా జర్నలిస్టులకే కాదు పురుషులకూ స్ఫూర్తి. ప్రముఖ జర్నలిస్టు బర్కాదత్ ఆమె కూతురే.

# ఈఎస్ఐతో అనేక ప్రయోజనాలు

సమాజంలో భాగంగా ఉన్న కార్మిక వర్గానికి ఆరోగ్య రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంస్థ కార్మిక రాజ్య బీమా సంస్థ. కార్మికుల ఆరోగ్యంతో పాటు వారి కుటుంబ సభ్యులకు తోడ్పాటునిచ్చే పలు సదుపాయాలను ఈఎస్ఐ కల్పిస్తోంది. కార్మిక రాజ్య బీమా సంస్థ ఈఎస్ఐ ద్వారా కార్మికులకు అనేక సదుపాయాలు కల్పిస్తున్నారు. పదిమంది కంటే ఎక్కువమంది ఉద్యోగులు ఉన్న సంస్థ లేదా కర్మాగారంలో కార్మికులు పనిచేస్తే ఈఎస్ఐ నమోదు చేసుకోవచ్చు. కొత్తగా నమోదు చేసుకునే సంస్థల కోసం ప్రభుత్వం ఈ ఏడాది జూలై 1 నుంచి డిసెంబర్ 31 వరకు ఈఎస్ఐలో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. కోర్టులో కేసులు వేసిన కార్మిక సంస్థలు కేసులను వచ్చేనెల అక్టోబర్ 1 నుంచి ఏడాది పాటు సెటిల్ చేసుకునే అవకాశం కల్పించారు. ఎవరైతే 21000 రూపాయలు, అంతకంటే తక్కువ జీతం వస్తుందో వారు ఈఎస్ఐలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. ఈఎస్ఐలో నమోదు చేసుకున్న కార్మికులకు ఎటువంటి ఉపయోగాలు ఉంటాయో తెలుసుకుందాం.

కార్మిక రాజ్య భీమా సంస్థ కార్యాలయాలు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలతో పాటు పలు ప్రధాన ప్రాంతాలలో, పట్టణాల్లో కూడా ఉన్నాయి. అందుకు అనుగుణంగా డిస్పెన్సరీలు వివిధ ప్రాంతాల్లో ఉన్నాయి. ఈఎస్ఐ సంస్థ కంపెనీ యాజమాన్యాలపై గాని కంపెనీ యాజమాన్యాలు ఈఎస్ఐ పైగాని కోర్టుల్లో కేసులు వేసి ఎప్పటికీ సెటిల్మెంట్ కాకుండా ఉన్న కేసులను కోర్టు వెలుపల ఈఎస్ఐ ఆఫీసుల్లో సెటిల్ చేసుకునే అవకాశం కల్పించారు. ఈఎస్ఐ సబ్ రీజినల్ ఆఫీసుల్లో వీటి కోసం సంప్రదించవచ్చు. ఈ అవకాశం అక్టోబర్ 1 నుంచి వచ్చే ఏడాది సెప్టెంబర్ 30 వరకు ఏడాది పాటు ప్రభుత్వం కల్పించింది.

పది మంది కంటే ఎక్కువ మంది పనిచేసే సంస్థలు కార్యాలయాలు వారిని ఈఎస్ఐలో నమోదు చేయాల్సి ఉంది ఈఎస్ఐలో నమోదు కానీ కార్మికులకు ప్రభుత్వం ఏపీ ఆర్ ఈ ఈ అనే పథకాన్ని తీసుకువచ్చింది. స్కీం ఫర్ ప్రమోషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎంప్లాయర్ అండ్ ఎంప్లాయిస్. ఈ పథకం ద్వారా జూలై 1 నుంచి డిసెంబర్ 31 వరకు నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. సంస్థలో కర్మాగారంలో పనిచేస్తూ ఈఎస్ఐలో నమోదు కానీ కార్మికులకు ఈ అవకాశం లభిస్తుంది. ఆయా సంస్థలపై చర్యలు ఉండవు.

ఈఎస్ఐ లో నమోదు చేసుకున్న కార్మికులకు మెడికల్‌గా మూడు రకాల వైద్య సేవలు అందిస్తారు. మెడికల్ సిక్‌నెస్, మెటర్నిటీ డిజేబుల్, డిపెండెంట్ బెనిఫిట్లు నగదు రూపంలో ఐదు రకాలుగా అందిస్తారు. కార్మికుడు ఆరు నెలల పాటు డ్యూటీకి వెళ్లిన /వెళ్లలేని పరిస్థితులలో ఈఎస్ఐ డిస్పెన్సరీ వైద్యంతోపాటు మెడికల్ లీవ్ సర్టిఫికెట్లు ఇస్తారు. ఇటువంటి లీవులకు 70 శాతం జీతం ఈఎస్ఐ చెల్లిస్తుంది. క్యాన్సరు, కేటరాక్టు తదితర 34 రకాల వ్యాధులకు రెండేళ్లపాటు జీతంతో 80 శాతం ఈఎస్ఐ చెల్లిస్తుంది. 14 రోజులు వ్యాసెక్టమీ ఆపరేషన్లకు, ట్యూబెక్టమీ ఆపరేషన్‌కు 7 రోజులు పాటు 100 శాతం జీతం అందిస్తారు. మహిళా కార్మికులకు తొమ్మిది నెలలు పనిచేసిన వారికి 70 రోజులపాటు పనిచేసిన కార్మికులకు రెండు డెలివరీలకు 82 రోజులు మెటర్నిటీ లీవులతో పాటు పూర్తి వేతనం చెల్లిస్తారు. గర్భస్రావం జరిగితే 42 రోజులపాటు 100 శాతం జీతం అందిస్తారు. సరోగసి, దత్తత తీసుకోవడం వంటి వాటికి 80 రోజులపాటు 100 శాతం జీతం అందిస్తారు.

విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మృతి చెందితే అతని కుటుంబానికి జీతంలో 90 శాతాన్ని పెన్షన్‌గా నిర్ధారించి కుటుంబ సభ్యులకు తగిన వాటాల రూపంలో అందిస్తారు. వారి భార్యకు యాభై శాతం జీవితాంతం, మగ పిల్లలకు 25 శాతం, ఆడపిల్లలకు పెళ్లయినంతవరకు చెల్లిస్తారు. కార్మికులు సాధారణంగా మృతి చెందితే దహన ఖర్చులు 15 వేల రూపాయలు అందిస్తారు. ఈఎస్ఐ సదుపాయాలు లేని చోట ప్రసవాలు జరిగితే ఏడు వేల రూపాయల చొప్పున రెండు ప్రసవాలకు అందిస్తారు. కార్మికులు రిటైర్ అయినా వాలంటరీగా రిటైర్మెంట్ తీసుకున్నా, కర్మాగారం మూతపడి ఉద్యోగం పోయిన సమయానికి ఐదేళ్ల ముందు వరకు ఈఎస్ఐలో పది రూపాయలు చొప్పున చందా చెల్లించి ఉంటే కార్మికుడికి లేదా అతని భార్యకు ఏడాది పాటు మెడికల్ వైద్య సేవలు అందుతాయి.

## జర్నలిస్టు వినోద్ మృతి



ఏలూరు జిల్లాకు చెందిన విలేకరి విజయవాడలో వైద్యచికిత్స పొందుతూ చనిపోయారు. సీనియర్ రిపోర్టర్ రాచప్రోలు వినోద్ అక్టోబరు 8న విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఏలూరు జిల్లా పెదవేగి మండలం, జగన్నాధ పురం గ్రామానికి చెందిన వినోద్ ఆంధ్రప్రభ దినపత్రికలో ఏలూరు రూరల్, పెదవేగి మండలాల్లో పనిచేశారు. సూర్య దినపత్రికలో కూడా పనిచేశారు. ఆరోగ్యం సరిగా లేకపోవడంతో కొంతకాలంగా పనిచేయడం లేదు. ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే ఫెడరేషన్ జిల్లా కమిటీ నాయకులు వినోద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఫెడరేషన్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే వినోద్ మృతి సంఘానికి తీరని లోటని ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఏలూరు జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు జబీర్, హరీష్‌లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## సీనియర్ జర్నలిస్టు బుర్రా మృతి



ఉమ్మడి విజయనగరం జిల్లాలో సుదీర్ఘకాలంగా జర్నలిస్టుగా పనిచేసిన సీనియర్ పాత్రికేయుడు, జర్నలిస్టు ఉద్యమ నాయకుడు బుర్ర సత్యనారాయణ (80) అనారోగ్యంతో కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలు, అనారోగ్యంతో విజయనగరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కొద్ది రోజులుగా చికిత్స పొందుతున్న సత్యనారాయణ అక్టోబరు పదవ తేదీ రాత్రి మరణించారు. ఆయన ఆంధ్రభూమి, ఈనాడు దినపత్రికల్లో సుదీర్ఘకాలం గజపతినగరం విలేకరిగా పనిచేశారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఆయన సేవలందించారు. కేవలం విలేకరిగానే కాక ఆయన జర్నలిస్టు ఉద్యమం జిల్లాలో బలపడేందుకు ఎనలేని కృషి చేశారు. జిల్లా నాయకునిగా చాలాకాలం పనిచేశారు. కుటుంబ సభ్యులను కూడా ఈ రంగంలోకి తీసుకుని వచ్చారు. ఆయన కుమారుడు నర్సింగరావు, అల్లుడు నాగరాజు పాత్రికేయ రంగంలో పనిచేస్తున్నారు. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ విజయనగరం జిల్లా అధ్యక్షులు కె. రమేష్ నాయుడు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## సీనియర్ జర్నలిస్టు బాబ్జీ మృతి




నాలుగు దశాబ్దాల పాటు జర్నలిస్టుగా పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్ బాబ్జీ హైదరాబాదులో అక్టోబర్ 5వ తేదీ గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 62 సంవత్సరాలు. ఆయనకు భార్య. ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. ఆయన ఉదయం, వార్త, ఆంధ్రజ్యోతి దినపత్రికల్లో జర్నలిస్టుగా పనిచేశారు. ఆయనకు శృతిలయ సంస్థ పాత్రికేయ శిరోమణి అని పురస్కారాన్ని అందజేసింది. ఇటీవలకాలంలో ఆయన జర్నలిస్టుగా పనిచేయకపోయినప్పటికీ సమాజసేవలో భాగస్వామిగా ఉన్నారు. ఆనాథ పిల్లల ఆశ్రమ నిర్వహణతో పాటు జంతు సంరక్షణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఆయన నగర శివారులోని అబ్దుల్లాపూర్ మెట్‌లో గుడ్ షెఫర్డ్ అనాధ పిల్లల ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. బాబ్జి మరణం పట్ల నేషనల్ అలయన్ ఆఫ్ జర్నలిస్టు తెలంగాణ శాఖ కన్వీనర్ ఎంఏ రవూఫ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

# సీనియర్ పాత్రికేయుడు టి జే ఎస్ జార్జ్ కన్నుమూత




టిజెఎస్‌గా గుర్తింపు పొందిన ప్రముఖ పాత్రికేయుడు, రచయిత తాయిల్ జాకబ్ సోనీ జార్జ్ (97) బెంగళూరులో అక్టోబర్ 4వ తేదీ తుది శ్వాస విడిచారు. 2011లో ఆయన పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకుడిగా వందల మంది విలేకరులకు మార్గదర్శనం చేశారు. పదవీ విరమణ అనంతరం బెంగళూరులో స్థిరపడ్డారు. ముంబైలో ఫ్రీ ప్రెస్ జర్నల్‌లో వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. ది సెర్చ్ లైట్ పత్రికలో పనిచేసిన తర్వాత హాంకాంగ్ నుంచి ప్రచురితమయ్యే ఆసియా వీక్‌కు వ్యవస్థాపక సంపాదమునిగా వ్యవహరించారు. సెర్చ్ లైట్‌లో పనిచేస్తుండగా బీహార్ నాటి ముఖ్యమంత్రి కేబీ సహాయ్‌కు వ్యతిరేకంగా ఒక వ్యాసం రాయడంతో ఆయనను అరెస్టు చేశారు. జార్జ్ ఆంగ్ల రచనల నుంచి తాను ప్రేరణ పొందానని రాజ్యసభ సభ్యురాలు సుధా మూర్తి పలు సందర్భాలలో పేర్కొన్నారు. టీజేఎస్ మృతి పట్ల నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ కె పాండే, ఎన్ కొండయ్యలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# ఫెడరేషన్ నాయకుడు పైడిరాజు మృతి



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ప్రజాశక్తి విలేకరి జి. పైడిరాజు తీవ్ర అనారోగ్యంతో అక్టోబరు 6న మరణించారు. ఆయన విజయనగరం జిల్లా కొత్తవలస మండలం ప్రజాశక్తి విలేకరిగా చాలాకాలంగా పనిచేస్తున్నారు. విలేకరిగానే కాకుండా ఈ ప్రాంతంలోని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలో పైడిరాజు ముఖ్య భూమిక పోషించేవాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు. పైడిరాజు మృతి వార్త తెలిసిన వెంటనే జిల్లా అధ్యక్షులు రమేష్ నాయుడు పైడిరాజు ఇంటికి వెళ్లి నివాళులు అర్పించారు. ఏపీడబ్ల్యుజెఎఫ్ జిల్లా కమిటీ సంతాపం తెలియజేసింది.

# సీనియర్ జర్నలిస్ట్ అడపా అప్పారావు మృతి



సీనియర్ జర్నలిస్టు అడపా అప్పారావు (75) అక్టోబరు 5వ తేదీ మరణించారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అమలాపురంలోని తన నివాసంలో ఊపిరి తీసుకునేందుకు ఆయన ఇబ్బంది పడ్డారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినా ఫలితం దక్కలేదు. అప్పారావు తూర్పుగోదావరి ఉమ్మడి జిల్లాలో వివిధ దినపత్రికలతో పాటు ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేశారు. కోస్తా జిల్లాల్లో ఎందరో జర్నలిస్టులకు ఆయన మార్గదర్శకులుగా నిలిచారు. ఆయన వద్ద అనేక మంది శిష్యరికం పొందారు. ముమ్మిడివరంలో ఉదయం పత్రిక విలేకరిగా ఆయన జర్నలిస్టు జీవితాన్ని ప్రారంభించారు. అనంతరం ఆంధ్రజ్యోతిలో మూడు దశాబ్దాల పాటు వివిధ హోదాల్లో సేవలందించారు. తదుపరి వార్త, సూర్య, హెచ్ఎంటీవీలో పనిచేశారు. అడపా అప్పారావు మృతి పట్ల కాకినాడ జిల్లా ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు వి నవీన్‌రాజ్, ఎం లక్ష్మణులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.






సాక్షి దినపత్రికపై అక్రమ కేసులు నిరసిస్తూ జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం ముందు ఆందోళన చేస్తున్న వివిధ దినపత్రికల పాత్రికేయులు








# కదం తొక్కుతున్న పాకిస్తాన్ మీడియా

**2025లో పాకిస్తాన్ మీడియా ఉద్యోగులు పెరుగుతున్న చట్టపరమైన, భౌతిక, ఆర్థిక ముప్పులను ఎదుర్కొంటూ పోరాట బాటలో ముందుకు సాగుతున్నారు. పాకిస్తాన్ ఫెడరల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (పిఎఫ్‌యుజె), ఐఎఫ్‌జె సంవత్సరాల తరబడి చేసిన వాదనల తర్వాత చారిత్రాత్మక జర్నలిస్ట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ ఆమోదించబడినప్పటికీ, అసమ్మతిని నిశ్శబ్దం చేయడానికి సైబర్ క్రైమ్ చట్టాలను దుర్వినియోగం చేయడం ద్వారా దాని సామర్థ్యాన్ని వెంటనే పరీక్షించారు. అబ్‌తక్ న్యూస్ సిబ్బందికి తిరిగి జీతం లభించిన మైలురాయి విజయాన్ని జరుపుకుంటూ, సామూహిక తొలగింపులు, చెల్లించని వేతనాలపై శక్తివంతమైన వాకౌట్‌లు చేస్తూ యూనియన్లు బహుళ రంగాలలో పోరాడాయి. ప్రావిన్సులలో జర్నలిస్ట్ హత్యలకు శిక్ష లేకుండా పోవడం కొనసాగుతున్నందున, కొత్త తరం కార్యకర్తలు అట్టడుగు స్థాయి రిపోర్టర్ల కనిపించని పోరాటాలను హైలైట్ చేయడానికి, నిరంతర లింగ, వేతన అంతరాన్ని ఎదుర్కోవడానికి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగిస్తున్నారు.**